టీపీఎస్ మండల అధ్యక్షునిగా నర్సయ్య

నవతెలంగాణ-పర్వతగిరి



వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని టి. సోమారం గ్రామం చెందిన తాటికాయల నర్సయ్యను శనివారం తెలంగాణ అంబేద్కర్ సంఘం పర్వతగిరి మండల అధ్యక్షునిగా నియమించి నియామక పత్రమును జారీ చేసినట్టు తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షునిగా నియమితులైన తాటికాయల నర్సయ్య మాట్లాడుతూ మండలంలోని తెలంగాణ అంబేద్కర్ సంఘం బలోపేతం చేయడానికి కషి చేస్తానని, నమ్మకంతో నన్ను నియమించిన తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులకు అధ్యక్షులు వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మహనీయుల ఆశయాలను కొనసాగిస్తున్న సీఎం

- ప్రొఫెసర్ గాదె సమ్మయ్య

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా



కాకతీయ యూనివర్సిటీ విశ్వవిద్యాలయంలో శనివారం ఎస్‌డిఎల్ సి ప్రాంగణంలో జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే లకు, పూల మాలలు వేసి, ఘన నివాళులు అర్పిస్తూ, ఆచార్యులు గాదెసమ్మయ్య ఆచార్యులు ఎల్పీ రాజకుమార్ రాష్ట్రంలో జరుగుతున్న పరిపాలన దృష్ట్యా సీఎం రేవంత్ రెడ్డికి అభినందలు తెలుపుతూ వారి మనోభావాలు వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు గాదే సమ్మయ్య ఆచార్యులు ఎల్పీ రాజకుమార్ తో పాటు విద్యార్థులు స్ఫూర్తి, వినయ్ కుమార్, సరిత, గోపాల్, శ్వేత, హంపి, శ్రీజ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదు చేస్తే తక్షణమే స్పందిస్తాం : సీపీ

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



శాంతి భద్రతలు, ఇతరత్రా సమస్యలపై ఫిర్యాదులుచేస్తే తక్షణమే స్పందించి తగుచర్యలు తీసుకుంటా మని వరంగల్ పోలీసు కమిషనర్ అం బర్ కిశోర్‌ఝా తెలిపారు. పోలీసు కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రత పరిరక్షణ కోసం తీసుకుంటున్న చర్యలతోపాటు ప్రజలు పోలీసు కమిషనర్‌కు మరింత సులువుగా ఫిర్యాదులు అందచేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు. ఫిర్యాదులు చేయాలనుకునేవారు కమిషనరేట్‌లోని సెంట్రల్ కంప్లయింట్‌సెల్ విభాగంలో ఫిర్యాదులు చేయాలని కోరారు. 8712685061, 8712685070 నంబర్లకు ఫోన్ ద్వారా గాని వాట్సాప్ ద్వారా గాని, cccwarangal99@gmail.com ఇమెయిల్ ద్వారా గాని ఫిర్యాదు చేయాలన్నారు. పోలీసు కమిషనర్‌కు వ్యక్తిగతంగా ఫిర్యాదు చేయాలనుకునే వారు ప్రభుత్వ పనిదినాలలో ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1గంటలలోపు తమ ఫిర్యాదులను అందచే యాలన్నారు. ప్రత్యక్షంగా అందచేసే ఫిర్యాదులు ముందుగా స్థానిక పో లీసు స్టేషన్ అధికారులకు ఫిర్యాదు చేసి వుండాలని పోలీసు కమిషనర్ పేర్కొన్నారు.

డిటెన్షన్ విధానాన్ని ఎత్తివేయాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-మట్టెవాడ



కాకతీయ యూనివర్సిటీ పరిధిలో 2022-23 సంవత్సరంలో డిగ్రీ సెకండ్ ఇయర్ చదువుతున్న విద్యార్థులకు డిటెన్షన్ విధానం తీసుకురావడం వల్ల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని డిటెన్షన్ విధానాన్ని వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చుక్క ప్రశాంత్, యార ప్రశాంత్‌రెడ్డిలు అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కేంద్రం పోస్ట్ ఆఫీస్ వద్ద కాకతీయ యూనివర్సిటీ పరిధిలో తీసుకువచ్చిన డిగ్రీ సెకండ్ ఇయర్‌లో డిటెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ విద్యార్థులకు నష్టం కలిగిస్తూ విద్యార్థుల ఇయర్ వేస్ట్ అయ్యేలా ఉన్న డిటెన్షన్ విధానాన్ని అమలు చేయవద్దని డిమాండ్ చేశారు. ఈ విధానం వల్ల చాలామంది విద్యార్థులు నష్టపోయే పరిస్థితి ఉందన్నారు. అంతేకాకుండా పేద విద్యార్థులకు ఉన్నతమైన విద్యను దూరమయ్యే అవకాశం ఉంటుంది కాబట్టి కాకతీయ యూనివర్సిటీ విసీ స్పందించి ఈ డిటెన్షన్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. ఇప్పటికైనా తక్షణమే ఈ విధానాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు గౌస్ పాషా, మహేష్, అరవిందు, కపాకర్ తదితరులు పాల్గొన్నారు.

మహాలక్ష్మి పథకంతో మహిళల్లో మహా ఆనందం

- గుర్తింపు కార్డు ఉంటేనే ఆర్టీసీలో ఉచిత ప్రయాణం
- మహిళలతో కళకళలాడిన వరంగల్ బస్‌స్టేషన్
- సీట్ల వరకే వెళుతున్న మహిళలు

నవతెలంగాణ-వరంగల్



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన రెండు రోజులకే 6 గ్యారంటీల్లో రెండు గ్యారెంటీలు ఆమోదంలలో ఒకటి మహాలక్ష్మి పథకం పేరిట మహిళలకు తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు మహాలక్ష్మి పథకం అమలులో భాగంగా ఉచిత బస్సు ప్రయాణం కావడం వల్ల గతంలో కంటే శనివారం చాలా మంది మహిళలు రావడంతో వరంగల్ బస్‌స్టేషన్ కళకళలాడింది. కొంతమంది మహిళలు ఎన్ని గంటలకు ఉచిత బస్సుప్రయాణం చేయవచ్చు అని స్టేషన్ మాస్టర్లను, కండక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం సుమారు రెండున్నర గంటల నుండి ఉచిత బస్సు ప్రయాణం అని చెప్పగానే కొంత మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం కోసం కొంతసేపు బస్ స్టాండ్‌లోనే ఎదురు చూడడంతో బస్టాండ్ లో గతం కంటే శనివారం ఎక్కువ మంది వచ్చారని రోడ్డురవాణాసంస్థ అధికారులు చెబుతున్నారు. తెలంగాణ రాష్ట్రం లోని మహి ళలు ఆధార్ కార్డు, ఓటర్ కార్డు లేదా ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు తీసుకొని వస్తే ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం అని అధికారులు కూడా చెప్పే ప్రయత్నం చేస్తున్నారు.

అందువల్ల తెలిసిన వారు ముందస్తుగానే సంబంధించిన గుర్తింపు కార్డులు తీసుకొని బస్టాండ్ కు వస్తుండడం గమనర్హం. ఉచిత బస్సు ప్రయాణంతో మహిళాలు ఒకే బస్సులో ప్రయాణిస్తు ఉండ డం వల్ల పురుషులకు సీట్లు దొరకని పరిస్థితి నెలకొని ఉంది.

చాలా సంతోషంగా ఉంది : వలుస కరుణ, కాశిబుగ్గ



చాలా సార్లు బంధువుల ఇంటికి పోవాలంటే బస్సు కిరాయిలు ఎక్కువవడంతో కొన్ని ముఖ్యమైన పనులను కూడా వాయిదా వేసుకున్న పరిస్థితులు ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి ప్ర మాణ స్వీకారం చేసిన రెండు రోజులకే మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం ఆమోదం తెలపడం చాలా సంతోషంగా ఉంది.

టికెట్ లేకుండా ప్రయాణించటం మొదటిసారి : నాగుల హేమలత, గాంధీ నగర్



ఆర్టీసీ బస్సుల్లో టికెట్ లేకుండా ప్రయాణించడం మొదటిసారి కావడం వల్ల చాలా సంతోషంగా ఉంది. మహాలక్ష్మి పథకం అమలు కావడం ఉచితంగా బస్సుల్లో ప్రయాణం చేయడం చెప్పలేని సంతోషం అ వుతున్నది. మహిళలకు మహాలక్ష్మి మంచి పథకంగా భావిస్తున్నాను.

ఉచిత బస్సు ప్రయాణం అమలు హర్షనీయం

నవతెలంగాణ-హన్మకొండ



ప్రజా ఆశీస్సులతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతత్వంలో ఎన్నికల వాగ్దానాలను అమలు పరచడానికి శ్రీకారం చుట్టడం హర్షణీయమని బీసీ హక్కుల సాధనసమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు ప్రగతి భవన్ నుజ్యోతిరావు పూలే ప్రజా భవన్ గా మార్చి ఇనుపకంచెను బద్దలు కొట్టి ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజలసమస్యలు పరిష్కారానికి ముఖ్యమంత్రి కృషిచేయడం అభినందనీయమన్నారు.

మంత్రులకు శాఖల కేటాయింపు : సీతక్కకు పీఆర్, సురేఖకు అటవీ

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి





ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ధనసరి అనసూయ ఎలియాస్ సీతక్కకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖతోపాటు మహిళా, శిశు సంక్షేమ శాఖను, కొండా సురేఖకు అటవీ, దేవాదాయ, పర్యావరణ శాఖలను కేటాయించారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నిర్వహించిన పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖను, సత్యవతి రాథోడ్ నిర్వహించిన మహిళా, శిశు సంక్షేమ శాఖను రెండింటినీ సీతక్కకు కేటాయించడం గమనార్హం. ఇద్దరు మంత్రుల అనుచరులు హర్షాతిరేకం వ్యక్తం చేస్తున్నారు. శనివారం శాసనసభలో జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలచేత ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ ప్రమాణస్వీకారం చేయించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి ఫైర్‌బ్రాండ్‌లుగా పేరొందిన సీతక్క, సురేఖలకు మంచి మంత్రిత్వ శాఖలు దక్కడంతో వారి అనుచరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎర్రబెల్లి దయాకర్‌రావు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖను నిర్వహించారు. సత్యవతి రాథోడ్ మహిళా, శిశు సంక్షేమ శాఖను నిర్వహించారు. ఈ రెండు మంత్రిత్వ శాఖలను సీఎం సీతక్కకు కేటాయించడం గమనార్హం.

సురేఖకు దేవాదాయ, అటవీ శాఖ

వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కొండాసురేఖకు అటవీ, పర్యావరణం, దేవాదాయ, ధర్మాదాయ శాఖలను కేటాయించారు. వైఎస్ కేబినెట్‌లో మంత్రిగా వ్యవహరించిన సురేఖ నాడు మహిళా, శిశు సంక్షేమ శాఖను నిర్వహించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి దేవాదాయ ధర్మదాయ శాఖను నిర్వహించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ జిల్లాలో అటవీ ప్రాంతం విస్తరించి వుంది. అంతేకాకుండా జిల్లాలో ప్రసిద్ధిగాంచిన దేవాలయాలు కూడా వున్నాయి.

రామప్ప,భద్రకాళి, వేయిస్తంభాల దేవాలయాలతోపాటు కురవి, చిల్పూర్, మల్లూరు, పాలకుర్తిలలోని దేవాలయాలు పేరెన్నికగన్నవి. దీంతో ఈ రెండు మంత్రిత్వ శాఖలతో జిల్లాకు ఎంతో ప్రయోజనం వుండనుందని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

మంత్రిత్వ శాఖలు కేటాయించడంతో త్వరలోనే మంత్రులు అసెంబ్లీ సమావేశాలు ముగియగానే జిల్లాకు రానున్నారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున స్వాగతం పలకాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కసరత్తు చేస్తున్నాయి.

జిల్లా నేతలకు దక్కిన మంత్రిత్వ శాఖలు మళ్లీ జిల్లా నేతలకు దక్కడం గమనార్హం. కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లా నుండి మంత్రి పదవులను దక్కించుకున్న ఇద్దరుఫైర్ బ్రాండ్లయిన మహిళా మంత్రులకు సీఎం రేవంత్‌రెడ్డి శాఖలను కేటాయించారు.

సీతక్కకు పంచాయతీరాజ్, ఆర్‌డీ శాఖ

ములుగు నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న సీతక్కకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖను కేటాయించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం

ఎమ్మెల్యేల ప్రమాణస్వీకారం

ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మంత్రులు సీతక్క, కొండా సురేఖ, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, గండ్ర సత్యనారాయణరావు, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, దొంతి మాధవరెడ్డి, కె.ఆర్. నాగరాజు, డాక్టర్ భూక్యా మురళీనాయక్, డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, యశస్వినీరెడ్డి ఎమ్మెల్యేలుగా ప్రమాణ స్వీకారం చేశారు.

మహిళలకు ఆర్‌టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం : కలెక్టర్





నవతెలంగాణ-వరంగల్ / మట్టెవాడ

వయస్సుతో భేదంలేకుండా ప్రతీ మహిళ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేయవచ్చని జిల్లాకలెక్టర్ పి.ప్రావీణ్య పేర్కొన్నారు. శనివారం వరంగల్ జిల్లా టీఎస్ఆర్‌టీసీ ఆధ్వర్యంలో చేపట్టిన మహిళలందరికీ ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ మహాలక్ష్మి పథకాన్ని వరంగల్ ఎంజీఎం వ ద్ద జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య జెండాఊపి ప్రారంభించారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారంటీ పథకాలలో మహాలక్ష్మి పథకం కూడా ప్రవేశపె ట్టడం జరిగిందన్నారు. ఇందులో మహిళలకు ఆర్టీసీ బస్సు లో ఉచిత ప్రయాణం కల్పిస్తారని అన్నారు. అనం తరం ఎం జీఎం నుండి మహిళలతో కలసి ఆర్టీసీ ఉచిత రవాణా సౌక ర్యంతో కలెక్టర్ ప్రయాణించి మహిళలకు జీరో టికెట్ అందించి మహిళలతో మమేకమై వరంగల్ బస్ స్టాండ్ వరకు ప్రయా ణించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. పేద మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం ద్వారా ఆర్థిక భారం తగ్గుతుందని అన్నారు. జిల్లాలోని టి ఎస్ ఆర్ టి సి ద్వారా సిటీ బస్సులు 57, పల్లె వెలుగు 471, ఎక్స్‌ప్రెస్ 213 బస్సులలో మహా లక్ష్మి పథకం అమలవుతుందని చెప్పారు. జిల్లాలో ఉన్న మహిళలందరూ సద్వినియోగం చేసుకో వాలని కోరారు. ఈ పథకం కింద మహిళలకు త్వర లో ప్రభుత్వం 'మహాలక్ష్మి స్మార్ట్ కార్డ్' అందిం చనుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వాసు చంద్ర, టి ఎస్ ఆర్ టి సి డిప్యూటీ రీజినల్ మేనేజర్ భాను కుమార్, డి ఎం ఆర్టీసీ వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

మహాలక్ష్మి పథకం నిబంధనలు ....

మహిళలు బస్సుల్లో ఉచితంగా ప్రయాణించా లంటే తెలంగాణకు చెందిన మహిళ అయి ఉండాలి. స్థానికత ధ్రువీకరణ కోసం గుర్తింపు కార్డులు ఆధార్, ఓటరు కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ వంటి కార్డులు ప్రయాణ సమయంలో కండక్టర్లకు చూపించాలి. అన్ని వయసుల మహిళలు, ట్రాన్స్ జెండర్లు ఈ సదుపాయం వాడుకోవచ్చు. తెలంగా ణ సరిహద్దు లోపల ఎక్కడైనా ఉచితంగా ప్రయాణించొచ్చు. పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులతో పాటు, హైదరాబాద్‌లో నడిచే సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించొచ్చు. బయటి రాష్ట్రాలకు వెళ్లే పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో తెలంగాణ సరిహద్దు వరకే ఉచితంగా వెళ్లగలరు, తరువాత టికెట్ కొనాలి.ప్రయాణంలో కిలోమీటర్ల పరిధిపై ఎలాంటి పరిమితులు లేవు. ప్రయాణించే ప్రతీ మహిళకు 'జీరో టికెట్' ఇస్తారు. మహిళలు ప్రయాణించిన దూరాన్ని బట్టి ఆ మొత్తం ఛార్జీని ప్రభుత్వం టీఎస్ఆర్టీసీకి చెల్లిస్తుందని పేర్కొన్నారు.

పేదల ఆరోగ్య సంరక్షణ కోసమే రూ.10 లక్షలకు ఆరోగ్యశ్రీ పెంపు : ఎంజీఎంలో ప్రారంభించిన కలెక్టర్

నవతెలంగాణ-మట్టెవాడ



పేదలకు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ అందించాలనే లక్ష్యంతో రాజీవ్‌ఆరోగ్యశ్రీ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని దీనికి అనుగుణంగా పని చేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య పేర్కొన్నారు. శనివారం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి అకడమిక్ హాల్ నందు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం వైద్యసాయం రూ.10లక్షలకు పెంపు కార్యక్రమాన్ని ఎంజిఎం సూపరిండెంట్ చంద్రశేఖర్, డీఎంహెచ్ ఓ డాక్టర్ వెంకటరమణతో కలిసి కలెక్టర్ ప్రారం భించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈరోజు రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ లాంఛనంగా రాజధానిలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించబడిందని, దీనికనుగుణంగా ప్రభుత్వ ఆదేశాలమేరకు నేడు మన జిల్లాలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించు కున్నామని చెప్పారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్యసదుపాయం పథకం ద్వారా ఇంతకు ముందు రూ.5 లక్షల వరకు వైద్య సహాయం, ఆరోగ్య బీమా ఉండేదని, దానిని కొత్తగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం రూ.10 లక్షల వరకు ఆ రోగ్య బీమా, వైద్య సహాయం ప్రజలకు అందుబాటులోకి తేవడం శుభ పరిణాబ మమని చెప్పారు.

జిల్లాలో ఇప్పటివరకు 2 లక్షల 66 వేల 678మందికి రాజీవ్ ఆరోగ్యశ్రీ కార్డులుకలవని, కావున రాష్ట్రంలోని నిరుపేదలు, వైద్య ఖర్చులకు డబ్బులు లేని నిస్సహాయులు ఈ పథకం ద్వారా జిల్లాలోని 5 ప్రభుత్వ ఆసుపత్రులలో, 12 ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రులలో వైద్యాన్ని పొందవచ్చని అన్నారు. ఈ పథకంలో భాగంగా లబ్ధిదారులకు ఉచిత వైద్యం, భోజనం, రవాణా సౌకర్యం అందించ బడుతుందని అన్నారు.

ఈ పథకం గురించి ఆరోగ్య సిబ్బంది విస్తతంగా క్షేత్ర స్థాయిలో ప్రజలలో తీసుకువెళ్లాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, ఎంజీఎం ఆర్ ఎం ఓ మురళి, ఆరోగ్యశ్రీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ అభిలాష్ , కేఎంసి ఇన్చార్జి ప్రిన్సిపల్ రాంకుమార్ రెడ్డి, ఎంజీఎం ఆసుపత్రి వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల మైక్‌సెట్ వితరణ

నవతెలంగాణ-వర్ధన్నపేట



ప్రభుత్వ పాఠశాలలో విద్యను విమర్శించిన పూర్వ విద్యార్థులు పాఠశాల అభివద్ధికి కషి చేయాలని వర్ధన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం రాపాక సదానందం అన్నారు. శనివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు 1991-92 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు తమ చదువుకున్న పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలనే ఆలోచనతో పూర్వ విద్యార్థుల సమ్మేళనం సందర్భంగా తమవంతు సహకారంగా శనివారం మైక్‌సెట్ సిస్టంను జూలూరి చంద్రకళ, కృష్ణవేణి, డాక్టర్ కొండేటి శ్రీనివాస్, బంగారు రవి, వడ్లకొండ శ్రీనివాస్, తోట రాజేందర్, గజవెల్లి శ్రీనివాస్, ఎండి ఫయాజ్ చేతుల మీదుగా ప్రధానోపాధ్యాయులు రాపాకా సదానందం, ఉపాధ్యాయుల బృందానికి పూర్వ విద్యార్థులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సదానందం మాట్లాడుతూ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు పాఠశాల అభివద్ధిలో తమ వంతు పాత్రను పోషించాలి అన్నారు 1991-92 10వ తరగతి బ్యాచ్ చెందిన పూర్వ విద్యార్థులు మైక్‌సెట్ సిస్టం అందించడం సంతోషంగా ఉందన్నారు. పాఠశాలలో చదివిన మిగతా విద్యార్థులు సైతం ముందుకు వచ్చి తమ సహకారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అనిల్, తాటిపాముల రమేష్, అశోక్, కుమారస్వామి, రాజేశ్వరరావు, లలిత్ కుమార్, భాస్కరరావు, శ్రీనివాస్ లు పూర్వ విద్యార్థులను అభినందించారు.

ఘనంగా అయ్యప్ప పంబారట్టు వేడుకలు

నవతెలంగాణ-నర్సంపేట



శ్రీ అయ్యప్ప ధర్మ శాస్త్ర దేవాలయంలో పంబా ఆరట్టు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శనివారం దేవాలయ కమిటీ చైర్మన్ సింగిరికొండ మాధవ శంకర్ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు వెంకటేష్ శర్మ నేతత్వంలో సాంప్రదాయ పూజలు చేశారు. పంబా ఆరట్టు కార్యక్రమ దాతా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అయ్యప్ప స్వామి ప్రతిమను తలపాగా పై ఎత్తుకుని ఊరేగింపు లో పాల్గొన్నారు. దేవాలయ నుంచి ప్రధాన రహదారిపై అయ్యప్ప స్వామి భక్తులు మంగళ వాయిద్యాలు, కోలాట నత్యాలతో మాధన్నపేట పెద్ద చెరువు వద్దకు చేరుకున్నారు. ప్రధాన అర్చకులు వెంకటేష్ శర్మ నేతత్వంలో అయ్యప్ప జలక్రీడల కార్యక్రమం కనుల విందు చేసింది. వేలాది మంది పాల్గొన్న పంబా ఆరట్టు అనంతరం సహపంక్తి భోజనాలు ఆరగించారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా : మాజీ ఎమ్మెల్యే అరూరి



నవతెలంగాణ-వర్ధన్నపేట

కార్యకర్తల కుటుంబాలకు కష్టసుఖాల్లో అండగా ఉండి కంటికి రెప్పలా కాపాడుకుంటానని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో ఇటీవల వివిధ కారణాల చేత మరణించిన బాధిత కుటుంబాలను రైతుబంధు రాష్ట్ర చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు, వర్ధన్నపేట మున్సిపల్ చైర్‌పర్సన్ ఆంగోత్ అరుణలతో కలిసి ఆరూరి రమేష్ శనివారం బాధిత కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆరూరి రమేష్ మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యకర్తలు ఎప్పుడు అధైర్య పడకూడదని ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ తన వంతు సహకారం అందిస్తానని అన్నారు.

ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మార్గం బిక్షపతి, పీఏసీఎస్ చైర్మన్ రాజేష్‌కన్నా, మార్కెట్ కమిటీ చైర్మన్ స్వామిరాయుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ కోమండ్ల ఎలేందర్ రెడ్డి, కౌన్సిలర్లు తుమ్మల రవీందర్, తోటకూర రాజమణి, పూజారి సుజాత రఘు, మాజీ జెడ్పిటిసి పాలకుర్తి సారంగపాణి, కో-ఆప్షన్ సభ్యులు మాశెట్టి సోమయ్య, అన్వర్, పార్టీ జిల్లా నాయకులు సిలువేరు కుమారస్వామి, తోటకూరి శ్రీధర్, తుమ్మల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

లాదెల్లలో ఉచిత ఆరోగ్య శిబిరం

నవతెలంగాణ-దామెర



దామెర మండలంలోని లాదెళ్ల గ్రామంలో వద్ధులకు ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ మొబైల్ మెడికేర్ యూనిట్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఆరోగ్య శిబిరాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ విజయ చందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సీనియర్ సిటిజన్ భారత ప్రభుత్వ సహకారంతో 60 సంవత్సరాలు పైబడిన వద్ధులకు ఇంటి వద్దనే సేవలందించడం కోసం సంచార వైద్య సేవలు అందించడం జరుగుతున్నదని వద్ధులకు బీపీ షుగర్ రక్తపరీక్ష మూత్ర పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించడం జరుగుతున్నదని ఇటువంటి వైద్య సేవలను గ్రామాలలోని వద్ధులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి' డాక్టర్ టి మదన్ మోహన్ రావు' రెడ్ క్రాస్ సిబ్బంది శివకుమార్' సాగర్' పవన్ 'రమేష్ తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేసిన

'కడియం', 'పల్లా', 'పాడి'

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



జనగామ జిల్లాలో స్టేషన్‌ఘన్‌పూర్ (ఎస్సీ) నుండి కడియం శ్రీహరి, జనగామ నుండి పల్లా రాజేశ్వర్‌రెడ్డి, హుజురాబాద్ నుండి పాడి కౌశిక్‌రెడ్డిలు ఎమ్మెల్యేలుగా గెలిచినందున వారు శనివారం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని కలిసి ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేశారు. ఎమ్మెల్సీలుగా వుంటూనే వీరు ముగ్గురు శాసనసభకు పోటీ చేసిన సంగతి విధితమే. ఎమ్మెల్యేలుగా గెలిచినందునా ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేశారు.

విద్యార్థులకు విద్య అందేదెలా...!?

- 52 మంది విద్యార్థులకు ఒకే ఉపాధ్యాయుడు



నవతెలంగాణ-శాయంపేట

ప్రభుత్వ పాఠశాలల్లో నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తామని పాలకులు హామీలు గుప్పిస్తుండగా, ఆచరణలో మాత్రం అమలు కావడం లేదు. విద్యార్థుల నమోదు శాతం అధికంగా ఉన్నప్పటికీ నలుగురు ఉపాధ్యాయుల స్థానంలో ఒకే ఉపాధ్యాయుడు 52 మంది విద్యార్థులకు విద్యను బోధిస్తున్నాడు. ఉపాధ్యాయులను నియమించాలని సర్పంచ్ అబ్బు ప్రకాశ్‌రెడ్డి ఇన్చార్జి ఎంఈఓ రమాదేవి దృష్టికి పలమార్లు తీసుకెళ్లిన ఫలితం శూన్యం. ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే... మండలంలోని పెద్దకొడపాక గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో బాలురు, బాలికలకు వేరువేరుగా పాఠశాల భవనాలు ఉండగా, 2011లో రెండు పాఠశాలలను కలిపి క్లబ్ చేసి ఒకే ప్రాంగణంలో నలుగురు ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యను బోధించేవారు. ఈ ఏడాది ప్రాథమిక పాఠశాలలో 52 మంది విద్యార్థులు ఉండగా, చంద్రకళ, శశికళదేవి, రఘు ఉపాధ్యాయులు విధులు నిర్వర్తిస్తున్నారు. చంద్రకళ, శశికళదేవి మధ్య తరచూ గొడవలు తలెత్తడంతో స్థానిక సర్పంచ్ అబ్బు ప్రకాశ్ రెడ్డి పలుమార్లు సర్ది చెప్పినప్పటికీ వారి మధ్య గొడవలు సద్దుమనుగక పోవడంతో స్థానిక సర్పంచ్ ప్రకాష్ రెడ్డి పాఠశాల గేటుకు తాళం వేసి విద్యార్థులను ఉన్నత పాఠశాలకు పంపించివేశారు. ఈ విషయాన్ని నవతెలంగాణలో ప్రచురితం కావడంతో స్పందించిన డీఈవో ఎంఈఓ తో విచారణ చేయించి చంద్రకళ ను సస్పెండ్ చేశారు. కాత్రపల్లి లో విధులు నిర్వర్తిస్తున్న దయామనిని డిప్యూటేషన్ పై పెద్దకొడపాక పిఎస్ కు పంపించారు. ఉపాధ్యాయుల బదిలీల్లో భాగంగా శశికళదేవి బదిలీపై వెళ్లడం, కాత్రపల్లిలోని పిఎస్ లో పనిచేస్తున్న మరో ఉపాధ్యాయురాలు బదిలీపై వెళ్లడంతో మరల దయామనిని కాత్రపల్లి పిఎస్ కు తిరిగి పంపించివేశారు. దీంతో పెద్దకొడపాక పీఎస్ లో రఘు ఒక్కడే విధులను నిర్వర్తిస్తున్నాడు. ఒకటి నుండి 5వ తరగతి వరకు 52 మంది విద్యార్థులకు ఒక్కడే ఉపాధ్యాయుడు కావడంతో విద్యార్థులకు విద్య అందేదేలా అని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని స్థానిక సర్పంచ్ అబ్బు ప్రకాష్‌రెడ్డి ఇన్చార్జి ఎంఈఓ రమాదేవి దృష్టికి పలుమార్లు తీసుకెళ్లారు. అయినప్పటికీ డిప్యూటేషన్ పై మరొక ఉపాధ్యాయుని ఇప్పటివరకు నియమించకపోవడంతో గత రెండునెలల నుండి విద్యార్థులకు సరైన విద్య అందడం లేదు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్నప్పటికీ ఒక్కరే ఉపాధ్యాయులు ఉండడంతో, చదువు ఎలా కొనసాగుతుందని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించిఉపాధ్యాయులను నియమించి పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

అతి త్వరలో ఉపాధ్యాయుల నియామకం : ఎంఈఓ

శాయంపేట మండల పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వర్క్ అడ్జస్మెంట్ కోసం ప్రతిపాదనలు డి ఈ ఓ కు పంపించాం. అతి త్వరలో పెద్దకొడపాక ప్రాథమిక పాఠశాలకు ఇద్దరు ఉపాధ్యాయులను డిప్యూటేషన్ పై పంపించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తాం.

దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాలి

నవతెలంగాణ-శాయంపేట

ఆర్టీసీ బస్సుల్లో వికలాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని తెలంగాణ రాష్ట్రవికలాంగుల సమితిరాష్ట్రఅధ్యక్షులు మొహమ్మద్ మున్నా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం నూతన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ట్విట్ చేశారు.

రైతు వేదికలోనే వ్యవసాయ శాఖ కార్యాలయం

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామంలోని రైతు వేదికలోకి వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని మార్చినట్లు మండల వ్యవసాయ అధికారి కె. గంగజమున శనివారం తెలిపారు. రైతుల సౌకర్యార్థం మండల వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని ఎంపీడీవో కార్యాలయం నుండి మైలారం రోడ్డులో గల రైతు వేదికలోకి మార్చడం జరిగిందన్నారు. రైతు వేదికనుండే రైతులకు సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. స్థానిక సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు, రైతులు వ్యవసాయ శాఖ కార్యాలయం కోసం రైతు వేదికను సంప్రదించాలని ఏఓ తెలిపారు.

ఉచిత బస్సు ప్రయాణంలో మహిళల సంతోషం

నవతెలంగాణ-పరకాల



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నూతనంగా అధికారంలోకి వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్ టికెట్ ప్రకటించడంతో అధికారికంగా శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించ డంతో పట్టణంలోని పరకాల బస్టాండ్ మహిళలు ఇతర గమ్యస్థానాలకు వెళ్ళుటకు బస్సులో ప్రయాణించడంతో కండక్టర్ ఉచిత బస్ టికె ట్ ప్రయాణాన్ని అందించారు. దీంతో మహిళలు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. మహిళలసంతోషానికి, ఉత్సాహాన్ని నింపిందంటూ ఆనందించారు.

ఈ-కేవైసీ చేయించుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట

గ్యాస్ వినియోగదారులు తమ ఆధార్ కార్డుతో లింక్ చేసుకోవాలని ఆదిరెడ్డి భారత్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు దుంపల తిరుపతిరెడ్డి శనివారం తెలిపారు.

చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే కఠిన చర్యలు

నవతెలంగాణ-వేలేరు



మండలంలోని ప్రజలు ఎవరైనా చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని ఎస్సై డి.హరిత శని వారం అన్నారు. మండలంలో సరైన ధ్రువపత్రాలు, అనుమతి పత్రాలు లేకుండా మైనింగ్ కు పాల్పడవద్దని అలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని, అనుమతులు లేకుండా మైనింగ్ చేయడానికి వీలు లేదని, అనుమతులు లేకుండా మైనింగ్ పాల్పడినట్లు ప్రజలు ఎవరినైనా గుర్తిస్తే పోలీస్ వారికి బాధ్యతతో సమాచారం ఇవ్వాలన్నారు. అలాగే చట్ట వ్యతిరేక పనులు ఎవరు చేయవద్దని చట్ట వ్యతిరేక పనులు చేసి ఇబ్బందులు కొని తెచ్చుకోవద్దని హితవు పలికారు.

మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం ప్రారంభం

- ఆరోగ్యశ్రీ పథకాన్ని 10 లక్షల వరకు పెంపు : కలెక్టర్ సిక్తాపట్నాయక్
- ఆర్టీసీ బస్సుల్లో మహిళలతో ప్రయాణించిన కలెక్టర్







నవతెలంగాణ-హనుమకొండ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణానికి సంబంధించి మహాలక్ష్మి పథకం, ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ.10లక్షలకు పెంచుతూ తీసుకు వచ్చిన రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాలను హనుమకొండ జిల్లాలో నేటి నుండి అమలవుతాయని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. శనివారం మధ్యాహ్నం హనుమకొండలోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి గవర్నమెంట్ మెటర్నిటీ హాస్పిటల్ ఆవరణలో మహాలక్ష్మి, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి సంబంధించిన మహాలక్ష్మి పథకం జీరో టికెట్ను కలెక్టర్ చేతుల మీదుగా ఆర్టీసీ అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలు, బాలికలు, వద్ధ మహిళలకు, ట్రాన్స్‌జెండర్లకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేసేందుకు వీరికి జీరో టికెట్ ఇవ్వబడుతుందన్నారు. మహిళల ఉచిత ప్రయాణం చేయడానికి తెలంగాణ చిరునామాను కలిగి ఉంటే సరిపోతుందన్నారు. అదేవిధంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సాయం కింద రూ.10 లక్షలను ప్రభుత్వం రాష్ట్రంలోని పేదలందరికీ ఉచితంగా వైద్యం కోసం అందిస్తుందన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులతోపాటు, ప్రైవేట్ ఆస్పత్రుల్లోనూ ఈ పథకం ద్వారా పేదలు వైద్య సేవలను అందుకోవచ్చునని అన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ బి.సాంబశివరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ.10 లక్షల వరకు ఉచితంగా వైద్య సేవలు పొందేందుకు దారిద్య రేఖకు దిగువన ఉన్నవారికి ఈ పథకం వరమని తెలిపారు. ఈ పథకం ద్వారా పేదలకు నగదు రహిత చికిత్స తో పాటు రోగికి ఉచిత ఆహారం, రవాణా చార్జీలు ఇవ్వబడతాయన్నారు. హనుమకొండ జిల్లాలోని ఐదు ప్రభుత్వ ఆసుపత్రులతోపాటు 37 ప్రైవేట్ ఆస్పత్రుల్లో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం అమలవుతుందన్నారు.

ఈ సందర్భంగా ఆర్టీసీ డిప్యూటీ ఆర్ ఎం మాధవరావు మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించేందుకు మహిళ లందరికీ వరం లాంటిది అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు,బాలికలు,వద్ధ మ హిళలు,ట్రాన్స్‌జెండర్లు ఎంపిక చేయబడి న ఆర్డినరీ సిటీ, సబర్బన్, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయవచ్చన్నారు. ఆర్టీసీ బస్సులో మహిళలతో కలిసి ప్రయాణించిన కలెక్టర్ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి వద్ద ఆర్టీసీ బస్సు ముందు పచ్చ జెండాఊపి మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించిన అనంతరం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మహిళలతో కలిసి బస్సులో ప్రయాణించారు.

ప్రభుత్వ ప్రసూతి వైద్యశాల నుండి అశోక జంక్షన్, ఆర్టీసీ బస్టాండ్, హయాగ్రీవా చారి కాంపౌండ్, కాళోజీ సెంటర్, అంబేద్కర్ కూడలి, పోలీస్ కమిషనరేట్ కార్యాలయం, తదితర ప్రాంతాల మీదుగా ఆర్టీసీ బస్సులో ప్రయాణించి తిరిగి హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి వద్దకు చేరుకున్నారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణానికి సంబంధించిన జీరో టికెట్ను కలెక్టర్ తీసుకున్నారు. అదేవిధంగా మహిళలు తీసుకున్న జీరో టికెట్లను కలెక్టర్ పరిశీలించారు. ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మహాలక్ష్మి పథకం పట్ల మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఆర్డిఓ శ్రీనివాస్, డిఆర్డిఓ పిడి శ్రీనివాస్ కుమార్, ఆర్టీసీ అధికారులు, వైద్యాధికారులు, మహిళలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేగా రేవూరి ప్రమాణ స్వీకారోత్సవం

నవతెలంగాణ-పరకాల

పరకాల నూతన ఎమ్మెల్యేగా శనివారం రాష్ట్ర రాజధాని లోని అసెంబ్లీహాల్‌లో ఎమ్మెల్యేగా రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్ర మాణ స్వీకారం చేశారు. అనంతరం అనంతరం వారు మా ట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలో నియోజకవర్గంలో నిరు పేదల అభివృద్ధికోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చి అభివద్ధి చేసేలా సహకరిస్తానని అన్నారు. రైతు సంక్షేమం ,నిరుద్యోగుల ఉపాధి కల్పన, మహిళల అభివద్ధి కోసం మొదటి ప్రాధాన్యతగా అభివద్ధి చేస్తానని తెలిపారు.

నేడు ఎమ్మెల్యే రేవూరి విజయోత్సవ ర్యాలీ

ఎమ్మెల్యేగా గెలిచిన మొదటిసారిగా ఆదివారం పరకాల నియోజకవర్గ పట్టణ కేంద్రం కు రానున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కటుకూరి దేవేందర్ రెడ్డి శనివారం తెలిపారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ నూతనంగా ఎమ్మెల్యేగా గెలిచిన రేవూరి ప్రకాష్‌రెడ్డి ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసి న అనంతరం మొదటిసారిగా ఆదివారం పరకాల నియోజ కవర్గ పట్టణ కేంద్రంకు రానున్నారని అన్నారు. స్థానిక ఆర్డీ వో కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ మీదుగా బస్టాండ్ కూడలి వరకు భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహిం చడం జరుగుతుందని ,ఈ సందర్భంగా నియోజకవర్గం లోని అన్ని మండలాల, గ్రామాల స్థానిక ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొయ్యడ శ్రీనివాస్, రాజేశ్వరరా వు, సుమన్, పంచగిరి జయ హరి, రంజాన్, చంద్రమౌళి పాల్గొన్నారు.



ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు














నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని తెలంగాణ ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందించి ప్రజల మన్ననలు పొందాలని 56 డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రావుల వెంకట రమేష్ గౌడ్ అన్నారు. స్థానిక సర్దార్ సర్వాయి పాపన్న జంక్షన్ లో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ నాయకులు మేకల పవన్ ఆధ్వర్యంలో సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని ఆయన మాటాడారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు కొడపాక నంద ఇమ్మడి ఈశ్వర్ బొట్ల రాజు అఖిల్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు అంబరగొండ రజని, మోర ఇందిరా, స్వప్న, సబిత, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన గొప్ప నాయకురాలు సోనియాగాంధీ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలను శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో కాంగ్రెస్ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దకోడేపాక సర్పంచ్ అబ్బు ప్రకాష్ రెడ్డి, మండల నాయకులు చిందం రవి, దుబాసి కష్ణమూర్తి, మారపల్లి బుజ్జన్న, బాసాని శంకర్, చింతల రవిపాల్, మారపల్లి రాజు, కట్టయ్య రాజేందర్, వడ్డేపల్లి శ్రీనివాస్, నిమ్మల రమేష్, రఫీ, వలి హైదర్, సాంబయ్య, కుమారస్వామి, పరమేశ్వర్, చంద్రమౌళి, జగన్, శీను, ఆదిరెడ్డి పాల్గొన్నారు.

స్వరాష్ట్ర కలను సహకారం చేసిన తల్లి సోనియా : జంగా

కాజీపేట : స్వరాష్ట్ర కలను సాకారం చేసి సకల జనుల జీవితాల్లో వెలుగులు నింపి బంగారు తెలంగాణకు బాటలు వేసిన తల్లి సోనియ గాంధీ అని వారు జన్మదినం సందర్భంగా యావత్ తెలంగాణ ప్రజానీకం తరుపున హదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరుగుతుందని డిసిసిబి మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు. కాజీపేట మండల అధ్యక్షులు తొట్ల రాజుయాదవ్ అధ్యక్షతన మడికొండ చౌరస్తానందు వేడుకలు నిర్వహించగా జంగా రాఘవరెడ్డి, నమిండ్ల శ్రీనివాస్‌లు హాజరై సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వస్కుల శంకర్, బైరి లింగమూర్తి, నీలం రజిని వేణు యాదవ్, కుర్ల మోహన్, వాస్కుల నాగరాజు, సిపిఐ నాయకులు శంకర్, ఎల్లేష్, నవీన్ యాదవ్, అర్జున్, అమర్నాథ్ ,జ్యోతి, దువ్వ విజయ్ , చిన్న కుమార్, రోడ్డె దయాకర్, శీను, శివ నాగరాజ్, భాస్కర్, బిక్షపతి, వెంకటస్వామి, అప్పి, చంటి, రమేష్, సంపత్ రెడ్డి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

కాజీపేట చౌరస్తాలో కాజీపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలు నిర్వహించగా 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ రజాలి హాజరై కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సుంచు అశోక్, గుంటి కుమార్, రావుల సదానందం, ఎండి.అంకుష్, పిఏసిఎస్ డైరెక్టర్ మెరుగు రాజయ్య యాదవ్, ఆరూరి సాంబయ్య, దువ్వ రాజులు, జక్కుల నవీన్, పాలడుగుల అంజనేయులు, కుమార్, బోంద్యాల్, ప్రశాంత్, కూకట్ల రమేష్, అశోక్, శివరాం, అక్తర్, చోటు తదితరులు పాల్గొన్నారు.

పరకాల : కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియాగాంధీ జన్మదిన వేడుకలను శనివారం శనివారం పట్టణంలోని స్థానిక బస్టాండ్ కూడలిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని పార్టీ పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, మండల మండల అధ్యక్షులు కటుకూరి దేవేందర్‌రెడ్డిలు కేక్‌కట్ చేసి అనంతరం స్వీట్లను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పంచగిరి జయమ్మ, నాయకులు రాజేశ్వరరావు, మచ్చ సుమన్ , రూపచందర్, రాజిరెడ్డి, చంద్రమౌళి, రజాక్, పరమేశ్వర్ పాల్గొన్నారు.

దామెర : మండలంలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలను గ్రామాలలో నిర్వహించారు. ఊరుగొండ, దామెర, తక్కళ్లపాడు 'వెంకటాపూర్' సింగరాజుపల్లి దమ్మన్నపేట మొదలైన అన్ని గ్రామాలలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఒగ్లాపూర్ లో మండల పార్టీ అధ్యక్షుడు మన్నెం ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు రాస మల్ల కిరణ్, ఎంపీటీసీ శ్రీలత రాధాకష్ణ, దామెర శంకర్, నల్ల ఉప్పలయ్య సాంబ రెడ్డి, రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నయీమ్ నగర్ : సోనియా గాంధి జన్మదిన సందర్భంగా 56 వ డివిజన్ గోపాల్ పూర్ సర్దార్ సర్వాయి పాపన్న కళ్లమండువ జంక్షన్ వద్ద కేక్ కట్ చేసిన 56 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉక్కుసంకల్పంపతో ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన శ్రీమతి సోనియా గాంధీ కి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వములో రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందాలని వారు ఆకాక్షించారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట శాసన సభ్యునిగా ఎన్నికై నిన్న అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన కె ఆర్ నాగరాజు కి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో కె ఆర్ నాగరాజు కుమార్తె దివ్యారాజ్‌తోపాటు డివిజన్ కాంగ్రెస్స్ పార్టీ సీనియర్ నాయకులు దూలం సదానందం, దూలం రఘుపతి , కాసగౌని విజయలక్ష్మి కాసగోని జనార్ధన్, కొంక హరిబాబు, పాపవత్ విజయ,ఇమ్మడి రమేశ్,దూలం క్రాంతి, కోమండ్ల సతీష్, అన్నా విజయ, గొడిషాల సంధ్యా, చిట్యాల విజయ్, దుర్గేశ్, లావుద్యా రవి, ఇమ్మడి రాజీవ్, ఇమ్మడి అనిల్, భూక్యా రామకష్ణ, గుగులోతు స్వరూప, గుగులోతూ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు వరంగల్ తూర్పు, ఏనుమాముల వ్యవసాయ మార్కెట్, పైడిపల్లి ప్రాంతాలలో ఘనంగా నిర్వహించారు. వరంగల్ తూర్పులో జరిగిన సోనియా జన్మదిన వేడుకలలో నియోజకవర్గ కోఆర్డినేటర్ మహమ్మద్ అయుబ్ కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. మంత్రి పదవి చేపట్టిన కొండా సురేఖకు నియోజకవర్గ ప్రజల తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సాజీద్, తత్తరి లక్ష్మణ్, జన్ను ఆదాం, నూతన్, నాసిర్, సత్తార్, జావీద్, రవి, వరుణ్, దినేష్, తదితరులు పాల్గొన్నారు. 14వ డివిజన్ ఏనుమాముల వ్యవసాయం మార్కెట్ వద్ద జరిగిన సోనియా గాంధీ జన్మదిన వేడుకలలో మాజీ సర్పంచ్ అడిగొప్పుల సాంబేశ్వర్, పిసిసి సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ ఆడుప మహేష్ కేక్‌కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సౌరం అభిలాష్, టోనీ, కష్ణమూర్తి, ఎర్రప్ప, సంతోష్, కల్ నాయక్, రాజేష్, శంకర్, తదితరులు పాల్గొన్నారు. 3వ డివిజన్ పైడిపల్లిలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పైడిపల్లి మాజీ సర్పంచ్ జన్ను అభిషేకం నాయకులు జన్ను అరుణాకర్, జన్ను సుధాకర్, బోయిని ఐలయ్య, గజ్జల చంద్రయ్య, లింగం సంపత్, జన్ను పాణి, తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా వార కళ్యాణం

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెం కటేశ్వరుని సన్నిధానంలో కార్తీకమాసం పురస్కరించుకుని శనివారం వార కళ్యాణం కన్నుల పండువగా అర్చకులు నిర్వహిం చారు. భక్తులు వేముగంటి రాం ప్రసాద్, శ్రీదేవి, అభిషేక్, అలాగే వేముగంటి శ్రీనివాస్, రమేష్, దంపతులు, ముగ్ధుంపురం కిషోర్ కుమార్, ప్రత్యేక పూజలు నిర్వహించా రు. కళ్యాణానంతరము చాగంటి రామక్రిష్ణ, క్రిష్ణవేణి రక్షా, శరణ్యలు అన్న ప్రసాద వితరణ జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఈఓ బి.లక్ష్మీ ప్రసన్న, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు బి.రవీందర్ శర్మ సౌమిత్రి శ్రీరంగా చార్యులు, క్రిష్ణమాచార్యులు ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కూనమనేనికి అభినందనలు

నవతెలంగాణ-మహబూబాబాద్



శాసన సభలో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీ కారం చేసిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్త గూడెం శాసన సభ్యుడు కూనమనేని సాంబ శివరావుకు సీపీఐ శ్రేణులు అభినందనలు తెలిపారు. శనివారం హైదరాబాదులోని సీ పీఐ కార్యాలయంలో సాంబశివరావుకు పూ లదండలు వేసి సన్మానాలు చేసి అభినందన లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జి ల్లా కార్యదర్శి బి.విజయ సారథి, సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారథి రెడ్డి, పెరుగు కుమా ర్, రేశపల్లి నవీన్, చింత కుంట్ల వెంకన్న, కట్లోజు పాండు రంగాచారి, వరిపెల్లి వెంకన్న, తండ సందీప్, చొప్పరి శేఖర్, వీరవెల్లి రవి, నర్రా శ్రావణ్ వెలుగు శ్రావణ్, మేక వీరన్న, బానోత్ లింగ్యా నాయక్, కేదా స్ రమేష్, మహమూద్, భీమ్, అశోక్, నక్క నాగార్జున, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.





కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

- **యశస్విని రెడ్డికి శుభాకాంక్షలు - మాజీ మంత్రి దయాకర్ రావు**

నవతెలంగాణ-పాలకుర్తి

బీఆర్ఎస్ కార్యకర్తలను, ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకొని అండగా ఉంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు భరోసా ఇచ్చారు. శనివారం మండల కేంద్రం బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాలకుర్తి ఎమ్మెల్యేగా విజయం సాధించిన మామిడాల యశస్వి ని రెడ్డికి ఎర్రబెల్లి శుభాకాంక్షలు తెలిపారు. రాజకీయాలకతీతంగా ప్రజలకు పా ర్టీ కార్యకర్తలకు సహాయ సహకారాలు అందించాలని, పాలకుర్తి నియోజకవ ర్గంలో అభివృద్ధిని కొనసాగించాలని ప్రారంభం కానీ పనులపై దృష్టి పెట్టాలని సూచించారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి భావోద్వేగానికి గురై కంటతడి పెట్టారు. అనంతరం కార్యకర్తలకు మనోధైర్యాన్ని కల్పించారు. కొంతమంది కార్యకర్తలు నమ్మకద్రోహం చేశారని, మోసాల వల్లే ఓటమి పాలయ్యానని తెలిపారు. ప్రజా క్షేత్రంలో ప్రజల కోసం అందుబాటులో ఉంటానని ప్రజా సమస్యలపై పోరాడు తానని, గెలుపు,ఓటములు సహజమేనని, ఓటములను విజయాలుగా స్వీకరిం చాలని సూచించారు. అధికార కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామాల్లో రె చ్చగొడతారని, కార్యకర్తలు ఎవరు తొందరగా పడవద్దని సూచించారు. ఈ కా ర్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పసునూరి నవీన్, ఎంపీపీ నల్ల నాగి రెడ్డి, జెడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు, జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండి మదర్, పాలకుర్తి సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, పాలకుర్తి మార్కెట్ కమి టీ మాజీ చైర్మన్ ముస్కు రాంబాబు, మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్ల య్య, పాలకుర్తి సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి, వైస్ చైర్మన్ కారుపోతుల వేణుతో పాటు సీనియర్ నాయకులు కమ్మగాని నాగన్న గౌడ్, చిక్కుడు రాము లు, బొమ్మగాని కొమురయ్య, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్యకర్తలు అధైర్య పడొద్దు : ఎర్రబెల్లి

కొడకండ్ల : కార్యకర్తలు ఎవరు అధైర్యపడవద్దని పాలకుర్తి ప్రజలకు అం డగా ఉంటానని ప్రభుత్వం పడిపోయిన నేను ఓటమిపాలైన మీరెవరు అధైర్య పడవద్దని వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి నాయకుల విస్తృత సమావేశంలో ఆయన మా ట్లాడుతూ ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసావహిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా తిరుమల పవిత్రోత్సవాలు

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

డివిజన్ కేంద్రంలో అంగరంగ వైభవంగా తిరుమల పవిత్రోత్సవాలు సం దర్భంగా శనివారం ఏసీపీ శ్రీనివాస రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ లయ ప్రధాన అర్చకులు కలకొట రామానుజ చార్యులు అధ్వర్యంలో ఆరాధన సేవా కాలం, శత్తు ముర్రై, తీర్థ ప్రసాద గోష్టి, 108 కలుశాలతో విశేష అభిషే కం, మహా పూర్ణ హారతి (పవిత్ర అవరోహణ) ఆలయ శుద్ధిజ్ వేద ఆగమ పండితులకు సన్మానం, యజమాన, భక్తులకు ఆశీర్వచాలు అంద జేశారు. కార్య క్రమంలో కలకోట రంగాచార్యులు, యాదమ్మ, ఆరుట్ల మనిదిపాచార్యులు, జీడి గంటి వరుణచార్యులు, వెంకటచార్యులు, వెంకట శేషాచార్యులు, నారాయణ స్వరూప, కాంగ్రెస్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి కొలిపాక సతీష్ సునీత, గన్ను శ్రీను సునీత, గన్ను రమేష్, గన్ను కార్తిక్, గోలి శ్రీను పద్మ, పార్శి సురేష్ రేణుక, పాలకుర్తి సోమశేఖర్ రాధిక, వార్డు సభ్యులు నరేందర్ హేమ లత, నీలం సుధాకర్ సుజాత, కుంభం మధు, రమేష్ రెడ్డి, లత, నిరిషా, రామ క్రిష్ణ, గన్ను ప్రభాకర్, హరిప్రియ, చంద్రకళ, సరిజన, గీత పాల్గొన్నారు.



భవిష్యత్ తరాలకు అందించాలి : గుప్తా

నవతెలంగాణ-పాలకుర్తి

తెలుగు సాహిత్యంలో పాల్కురికి సోమనాథుని స్ఫూర్తి భవిష్యత్ తరాలకు అందించవలసిన బాధ్యత నేటి తరం సాహితీవేత్తలపై ఉందని అనంత సాహి తీ వేదిక గౌరవాధ్యక్షులు నరసింహులు గుప్తా అన్నారు. ప్రముఖ సాహితీవేత్త, సోమనాథ సాహిత్య పురస్కారం గ్రహీత దోరవేటి ఆధ్వర్యంలో అనంత సాహి తీ సంస్థకు చెందిన 50 మంది కవుల బృందం శనివారం పాలకుర్తి, బమ్మెర, వల్మిడి, గూడూరు గ్రామాలను సందర్శించి పురాతన ఆనవాళ్లను నూతన కట్ట డాలను పరిశీలించారు. ఈ సందర్భంగా నరసింహులు గుప్తా మాట్లాడుతూ పాలకుర్తి ప్రాంతంలో తెలుగు నేల గర్వించదగ్గ సాహితీవేత్తలు జన్మించడం ఎంతో గర్వకారణం అన్నారు. పాలకుర్తి ప్రాంతం పర్యాటక కేంద్రంగా పురోగతి సాధించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. సాహితీవేత్తల బృందానికి పా లకుర్తికి చెందిన సోమనాథ కళాపీఠం అధ్యక్షులు డాక్టర్ రాపోలు సత్యనారా యణ స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శతావధాని మలగ అంజయ్య, వడిచర్ల సత్యం, మహమ్మద్ షరీఫ్, ఆకుల మల్లికార్జున్, చి గురాల్ పల్లి ప్రసాద్, కమలేష్, బ్రహ్మం, తుల శ్రీనివాస్, అవిలేను, డాక్టర్ సాగ ర్ల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

వికలాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్పీఆర్డి) సంఘం జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ తోట సురేందర్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన నియోజక వర్గ కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మహాలక్ష్మి పథకం అమలులో ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం అందుబాటులోకి తేవడం హర్షణీయమన్నారు. అలాగే వికలాంగుల సంక్షేమం కోసం ఎన్నికల్లో ఇచ్చిన హామీ, మేనిఫెస్టోలో 29వ అంశంగా పొందుపర్చిన మేరకు వికలంగు లకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

భాదిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నెల్లుట్ల గ్రామంలో జెడ్పీటీసీ కార్యలయంలో శనివారం మాణిక్యపురం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు రామబ్రహ్మం అ నారోగ్యం సమస్యతో ఇబ్బంది పడుతుండగా జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి ఆ సుపత్రి ఖర్చుల నిమిత్తం ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజే శారు. వారితో పాటుగా కాతం కుమార్, ఉప్పల మధు, బూషిగంపల ఆంజనే యులు, గట్టగల్ల శ్రీహరి, నల్ల రాహుల్, సుకేశ్ తదితరులు ఉన్నారు.

దేవరుప్పులలో...

దేవరుప్పుల : మండలంలోని కడవెండి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నా యకుడు సుడిగాల ఐలయ్య శనివారం మరణించగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ స భ్యులను పరామర్శించి, వారికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్, ఎస్టీసెల్ అధ్యక్షుడు భూక్యా సజ్జన్, బీసీ సెల్ అధ్యక్షుడు కడబోయిన గణేష్, కాంగ్రెస్ నాయకులు మాసంపెల్లి మహేందర్, రవి, యూత్ నాయకులు ఉప్పుల అనిల్, ఉప్పుల ప్ర కాష్, చింత నిఖిల్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సమస్యల స్వాగతం

నవతెలంగాణ-పాలకుర్తి



పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డికి సమస్యలు స్వాగతం పలుకుతున్నా యి. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదివారం పాలకుర్తి ని యోజకవర్గం పర్యటనలో భాగంగా పాలకుర్తిలో ప్ర భుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో లేకపోవడంతో విద్యార్థినీ, విద్యార్థులు సుదూర ప్రాంతాలకు వెళ్లి వి ద్యనభ్యసించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రభు త్వ జూనియర్, కళాశాలలో డిగ్రీ కళాశాలల ఏర్పాటు పై దృష్టి పెట్టాల్సిన సమయం ఆసన్నమైనది. పాల కుర్తి నియోజకవర్గంలోని పాలకుర్తి, కొడకండ్ల, దేవ రుప్పుల మండలాలకు మెరుగైన వైద్యం అందించేం దుకు వంద పడకల ఆసుపత్రి ఏర్పాటుతో పాటు మార్చురీ ఏర్పాటుకు గత పాలకులు నిర్లక్ష్యం వహిం చారు. రైతాంగానికి సాగునీరు అందించడంలో పా లకుర్తి చెన్నూర్ రిజర్వాయర్ పనులు నత్తనడకన సాగడంతో సాగునీరు అందించడంలో విఫలమైన గత పాలకులు, కాలువల తవ్వకాలపై దృష్టి పెట్టలే కపోయారు. పాలకుర్తి నియోజకవర్గంతో పాటు పా లకుర్తి పరిసర ప్రాంతాల్లో అన్ని రంగాల్లో క్రీడాకారు లు మండల స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు ఎదిగారు. పాలకుర్తిలో మినీ స్టేడియం లేకపోవడం తో క్రీడాకారులు నిరాశ నిస్పృహలకు గురయ్యారు. నియోజకవర్గ కేంద్రం పాలకుర్తిలో ప్రధాన శాఖలకు ప్రభుత్వ సొంత భవనాలు లేకపోవడంతో అద్దె భవ నాల్లోనే విధులు నిర్వహించాల్సిన పరిస్థితులు ఉన్నా యి. అంగడి అభివృద్ధితో పాటు ఐలమ్మ మార్కెట్లో గోదాముల నిర్మాణం, పేదలకు సొంత ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల మంజూరు, నియోజకవర్గం లో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందు కు పరిశ్రమల ఏర్పాటు కోసం యువతి, యువకులు ఎదురుచూస్తున్నారు. గత పాలకులు అనుసరించిన లోపాలను అధిగమించి సమస్యలను పరిష్కరించేం దుకు ప్రజలు వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. అ న్ని రంగాలకు ప్రాధాన్యత నిస్తూ సమస్యలను పరి ష్కరించే దిశలో పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

నేడు పాలకుర్తికి యశస్విని రెడ్డి రాక

యశస్విని రెడ్డి ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం తొలిసారిగా ఆదివారం పాలకుర్తి కి వస్తున్నారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక స త్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్ తో కలిసి ఆయన మాట్లాడుతూ సాధారణ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గా అతి చిన్న వయసులోనే విజయం సాధించారని తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం అధికారికంగా పాలకుర్తి విజయోత్సవ ర్యాలీలో యశస్విని రెడ్డి పాల్గొంటున్నా రని తెలిపారు. అనంతరం ఉదయం 10 గంటలకు మండల కేంద్రంలో గల బృందావన్ గార్డెన్‌లో విజ యోత్సవ సభ ఏర్పాటు చేశామని తెలిపారు. విజ యోత్సవ ర్యాలీతోపాటు సభను జయప్రదం చేసేం దుకు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు.

జీడికల్ దేవాలయంలో శతఘంటాభిషేకాలు

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని జీడికల్ గ్రామంలో స్వయాంభూగా వెలసిన శ్రీ వీరాచల జీడి కంటి శ్రీ రామచంద్రస్వామి దేవాలయంలో కార్తీక మాసం బ్రహ్మోత్సవాల్లో భాగం గా శనివారం స్వామి వారికి శతఘంటాభిషేకం, అగ్నిహుతి, పండితుల సన్మానం కార్యక్రమాలు అర్చకులు గట్టు శ్రీనివాస్ చార్యులు, మురళికృష్ణచార్యులు, రాఘవ చార్యులు, భార్గవ చార్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈఓ శేషు భారతి, జూనియర్ అసిస్టెంట్ రాములు, రికార్డు అసిస్టెంట్ భరత్, మల్లేశం, భక్తులు, గ్రా మస్తులు తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన కేంద్రం ఏర్పాటు

నవతెలంగాణ-దేవరుప్పుల



మండలంలోని ధర్మాపురం గ్రామంలో జై భీమ్ యూత్ ఆధ్వ ర్యంలో మహాత్మా జ్యోతిరావు పూ లే విజ్ఞాన కేంద్రం శనివారం ఏ ర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెడ్ మాస్టర్ ప్రభాకర్ రెడ్డి, యు వకులు ఏడేల్లి రాము, ఎడేల్లి ప్ర శాంత్, దౌపాటి ఉదయ్, అభిరామ్ విష్ణు, విన య్, వంగాల సిద్దు, దౌపటి ప్రవీణ్, ఏదుల కిరణ్, వంగాల బాబు, దౌపాటి మ ధు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండలంలోని ఇప్పగూడెం గ్రామానికి చెందిన గుండె కొంరమ్మ మరణించ గా, శనివారం మాజీ ఎమ్మెల్యే రాజయ్య బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మాచర్ల గణేష్, యూత్ నా యకులు బొంకూరి దయాకర్, మహేష్, దైద లెనిన్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

- **మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం**
- **రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాలు ప్రారంభం**

నవతెలంగాణర-రఘునాథపల్లి

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ప్రత్యేక శ్రద్ధ చూపిన ఏఐసీసీ అధినేత సోనియాగాంధీకి ప్రజలు రుణపడి ఉం టారని, రేవంత్ రెడ్డి నాయకత్వంలో సుస్థిరత పాలన కాం గ్రెస్‌తోనే సాధ్యమని స్టేషన్‌ఘన్పూర్ నియోజకవర్గ కాం గ్రెస్ ఇన్చార్జి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇంది రా అన్నారు. శనివారం సోనియా గాంధీ జన్మదిన సంద ర్భంగా కేక్ కట్ చేసి అనంతరం ఆమె చిత్రపటానికి పాలా భిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గాదె మహేందర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ లింగాల జగదీష్ చంద్ర రెడ్డి, గాదే మహేందర్ రెడ్డి, మినుముల యాదవ రెడ్డి, కాం గ్రెస్ మండలాధ్యక్షులు కోళ్ల రవి గౌడ్, ఎంపీపీ వరలక్ష్మి న రేందర్, ఎంపీటీసీసభ్యులు పేర్ని ఉషారవి, సోమనాథ్, గ్రా మాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హామీలన్నీ అమలు పరుస్తాం : కొమ్మూరి

జనగామ కలెక్టరేట్ : తెలంగాణ శాసనసభ సాధారణ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని దశలవారీగా నె రవేరుస్తామని మాజీ శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ అధ్య క్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. ఈ పథకాన్ని శనివా రం జనగామ జిల్లాలో కలెక్టర్ శివలింగయ్యతో కలిసి మహా లక్ష్మి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ పథకా న్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రశాంత్, ఆర్టీసీ డిఎం జ్యోత్స్న, టీపీ సీసీ సభ్యులు, పాలకుర్తి కాంగ్రెస్ నాయకులు డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్, మున్సిపల్ మాజీ చైర్మన్ సత్యనారా యణ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కంచ రాములు, జిల్లా నాయకులు ఉడత రవి, కొమ్మూరు ప్రశాంత్ రెడ్డి త దితరులు పాల్గొన్నారు. స్థానిక ఆర్టీసీ చౌరస్తాలో పాలాభిషే కం చేశారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనస భ్యులు కొమ్మూరి ప్రతప్ రెడ్డి కేక్‌కట్ చేసి జన్మదిన వేడుకల ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వంగాల కళ్యాణి మల్లారెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షు రాలు బడికే ఇందిరా కృష్ణస్వామి, సిద్ధంకి సర్పంచ్ సుంకరి నిర్మల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ఉడత రవి, ఈగల్పైల్ జి ల్లా ప్రధాన కార్యదర్శి ఆలేటి సిద్ధిరాములు, దాసరి క్రాంతి, పిట్టల సతీష్, పలురు మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ కార్య కర్తలు నాయకులు పాల్గొన్నారు.

వీవర్స్ కాలనీలో...

సోనియా గాంధీ జన్మదిన వేడుకలను శనివారం స్థాని క వీవర్స్ కాలనీలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సంద ర్భంగా కేక్ కట్ చేసి ఆమె చిత్రపటానికి పాలాభిషేకం చే శారు. రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసినందుకు ఆమెకు పార్టీ శ్రేణులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 12 వ వార్డుకు చెందిన కోడం శ్రీనివాస్, పళ్ళ శ్రీనివాస్, బొంత పల్లి వెంకటేశ్వర్లు, బొల్లం రాజు తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘనపూర్‌లో...

స్టేషన్‌ఘనపూర్ : సోనియా గాంధీ జన్మదినం సంద ర్భంగా శనివారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజకవ ర్గ ఇంచార్జీ సింగపురం ఇందిర, శ్రేణులతో కలిసి సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, అన్ని మండలాల అధ్యక్షులు, ముఖ్య, అనుబంధ సంఘాలు, మహిళల నాయ కులు, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర మిచ్చి న ఇచ్చిన సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా మహిళల కు ఆర్టీసీబస్సులో ఉచిత ప్రయాణం మహాలక్ష్మి పథకం అ మలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వానికి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జీ సింగపురం ఇందిర అభి నందనలు తెలిపారు.

తరిగొప్పుల : మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడ లిలో సోనియా జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ శ్రే ణులు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండ లాధ్యక్షుడు చిలువేరు సంపత్, ఎంపీటీసీ మధుసూదన్ రె డ్డి, సీనియర్ నాయకులు వగలబోయిన యాదగిరి గౌడ్, ప లుచని రమేష్ గౌడ్, గోరంతల వీరన్న, దామెర లుకా, శివ న్న నవీన్ కుమార్, యాదగిరి యాదవ్, రాజు యాదవ్, ఏ సేపు, యూత్ అధ్యక్షుడు శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నాలుగు రోజులు కావడంతో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలను అమలు చేసి తె లంగాణ ప్రకటించిన సోనియాగాంధీ పుట్టినరోజు కాను కగా శనివారం మహిళలకు బస్సులో ఉచితంగా ప్రయాణం చేసే కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టడం తో రేవంత్ రెడ్డి మహిళల పక్షపాతిగా నిలిచాడని పలువు రు మహిళ ప్రయాణికులు అభిప్రాయపడ్డారు. మహిళలకు బస్సు ఉచిత ప్రయాణం హర్షణీయమని, సీఎం రేవంత్ రెడ్డికి మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. మండల కేంద్రంలో గల కాంగ్రెస్ కార్యాల యంతో పాటు రాజీవ్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్ ఆధ్వర్యంలో సోని యా గాంధీ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, జిల్లా నాయకులు అనుముల మల్లారెడ్డి, చిలువేరు క్రిష్ణమూర్తి, గుగ్గిళ్ల ఆదినారాయణ, పులి గణేష్, మండల ప్రధాన కార్యదర్శి భైరు భార్గవ్, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జలగం కుమార్, పాలకుర్తి పట్టణ అధ్యక్షులు కమ్మగాని నాగన్న, బొమ్మగాని మానస భాస్కర్ గౌడ్, నలమాస రమేష్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు బండిపెళ్లి మణెమ్మ, ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు గాదెపాక భాస్కర్, ఎస్టీ సెల్ మండలాధ్యక్షులు లావుడ్యా భాస్కర్ నాయక్, బీసీ సెల్ అధ్యక్షులు భైకాని ఐలేష్ యాదవ్,మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ సలీమ్, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు మాదాసు హరీష్ గౌడ్, ని యోజకవర్గం యూత్ ఉపాధ్యక్షులు గోనె మహేందర్ రెడ్డి, సర్పంచ్‌లు జలగం నాగభూషణం, అనిల్, శ్రీనివాస్, పోగు శ్రీనివాస్, పాలకుర్తి ఎంపీటీసీ కమ్మగాని పుష్పలీలనాగన్న, మాజీ ఎంపీపీ గడ్డం యాక సోమయ్య పాల్గొన్నారు.

నర్మెట్ట : సోనియా గాంధీ జన్మదిన వేడుకల సందర్భం గా నర్మెట మండల కేంద్రంలో పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనగామ నియోజకవర్గ కార్యదర్శి గంగం నరసింహారెడ్డి, ఓబీసిసెల్ రాష్ట్ర కార్యదర్శి పరిదుల యాదయ్య గౌడ్, కిష న్, మండలాధ్యక్షుడు చేవుల పర్శారాములు, మాజీ జెడ్పీటీ సీ గాదె మోహన్ రెడ్డి, మాజీ సర్పంచి కుమారస్వామి, కొ న్నే అంజనేయులు, కాంగ్రెస్ నాయకులు బండి అశోక్, మ లకపేట ఉపసర్పంచ్ బాలసింగ్ నాయక్, యువజన నా యకులు ప్రజ్ఞాపురం శ్రీధర్, బుర్ర రాజు, జడల రమేష్, కా సు కనకరాజు, మాజీ సర్పంచులు గ్రామ శాఖ అధ్యక్షులు యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జఫర్‌గడ్ : మండలంలోని రఘునాథ్‌పల్లి గ్రామంలో ఎన్ఎస్‌యుఐ మండలాధ్యక్షులు ఎడ్ల సందీప్, మండల కేం ద్రంలో కాంగ్రెస్ కార్యాలయంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు మండల పార్టీ అధ్యక్షులు నూకల ఐలయ్య అధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ అన్నేబోయిన బిక్షపతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్య క్షులు మంచాల ఎల్లయ్య, మాజీ మండలాధ్యక్షులు చిట్టి మల్లె కృష్ణమూర్తి,ఎంపీటీసీ చవనబోయిన శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ పట్టపురి సదయ్య గౌడ్, యూత్ నియోజకవర్గ అ ధ్యక్షులు తాటికాయల రాజేందర్, ఎస్సిసెల్ జిల్లా వైస్ చైర్మె న్ ఇలందల బాబు, మండల ఉపాధ్యక్షులు నంచర్ల యాద గిరి, మైనారిటీ సెల్ అధ్యక్షులు ముక్తార్ అలీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : మండల కేంద్రంలోని చౌరస్తాలో హను మాన్ టెంపుల్ ఎదురుగా ఆలేరు స్టేజి వద్ద స్థానిక నాయ కులు బస్సును మహిళలతో శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు నల్లగొని పుష్ప బాలాక్షి గౌడ్, ఎంపీటీసీ మహమ్మద్ మసూద్, వార్డ్ మెంబర్ గోలి బు చ్చిరాజు, నాయకులు గౌస్ తదితరులు పాల్గొన్నారు.

దేవరుప్పుల : మండల కేంద్రంలోని ప్రధాన కూడలి లో సోనియా గాంధీ జన్మదినం మండల కాంగ్రెస్ పార్టీ అ ధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం సీతారాంపురం వృద్ధాశ్రమంలో అన్న దానం నిర్వహించి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు యూత్ కాం గ్రెస్ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కొడకండ్ల :మండల కేంద్రంలో బస్టాండ్ చౌరస్తా సమీ పంలో కాంగ్రెస్ శ్రేణులు సోనియాగాంధీ చిత్రపటానికి జ న్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆమె జన్మది నాన్ని పురస్కరించుకొని కేక్‌కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల గ్రామస్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జనగామ : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అన్నారు. ఆరోగ్యశ్రీ, మ హిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకాన్ని కలెక్టర్ ప్రా రంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆరో గ్య శ్రీ పథకం ద్వారా 10లక్షల వరకు వైద్య సేవలు పొంద వచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశా ఖ అధికారి డాక్టర్ ప్రశాంత్, ఆర్టీసీ డిఎం జోత్స్న, సంబం ధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో ప్రజల్లో వెలుగు నింపుతుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొ మ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యాదగిరి, డాక్టర్ లక్ష్మీనారాయణ నాయ క్ తదితరులు పాల్గొన్నారు.





















ఆటో యూనియన్‌ను ప్రభుత్వమే ఆదుకోవాలి

- **ఆటో యూనియన్ మండల అధ్యక్షుడు పోలోజు వ్యాకరణ చారి**

నవతెలంగాణ-నెల్లికుదురు

మహిళలకు బస్సులో ఉచిత రవాణా సౌకర్యం కల్పించడంతో ఆటోలలో ఏ మహిళ ఎక్కకపోవడంతో మా ఆటోలు ఖాళీగా ఉన్నాయని దీంతో ఆర్థికంగా మేము ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొన్నయని వెంటనే మా ఆటో యూనియన్‌లను ఆదుకోవాలని ఆటో యూనియన్ మండల అధ్యక్షుడు పోలోజు వ్యాకరణాచారి కోరారు. మండల కేంద్రంలో యూనియన్ నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం మహిళలకు ఏ ప్రాంతానికి వెళ్లిన బస్సులో టిక్కెట్ లేకుండా ఉచితంగా అవ కాశాన్ని కల్పించినందుకు మా ఆటోలలో ఎవరు కూడా ఎక్కలేదని దీంతో మాకు వచ్చే గిరాకీ రాక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొన్నదన్నారు. మేము ఆటో కొనుగోలు చేసే ముందు ఫైనాన్స్ తీసుకొని కొనుగోలు చేశామన్నారు.ఈ క్రమంలో నెల నెలలకు కి స్తులు కట్టే పరిస్థితి ఉందని, రోజువారీగా మాకు కొన్ని ట్రిప్పులు తోలుకుంటే మా కు టుంబంలో భార్య పిల్లలను పోషించుకునే అవకాశం ఉండేదన్నారు. కానీ ఈ రోజు ఉచి త బస్సు సౌకర్యం మహిళలకు కల్పించడం పట్ల మా ఆటోలో వైపు ఎవరు కూడా చూడ డం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే మా ఆటో యూనియన్ మీద కని కరించి మాకు కూడా ఉపాధి చూయించి మమ్ములను ఆదుకోవాలని ఆటో యూనియన్ నాయకులు కోరారు. మహిళలకు ఈ అవకాశాన్ని కల్పించడం మాకు సంతోషంగానే ఉం దన్నారు. కానీ వీరితోపాటు మాకు కూడా ఏదో ఒక రకమైన ఉపాధి కలిగించాలని కోరు తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ మండల ఉపాధ్యక్షుడు మడి గల ఉపేందర్, నాయకులు గుగులోతు లచ్చిరాం, గార వెంకన్న, గుగులోతు సంతోష్‌తో పాటు కొంతమంది పాల్గొన్నారు.



ఉచిత ప్రయాణంతో తక్కువ ఆదాయం

- **ఆర్టీసీ డ్రైవర్ బానోతు రమేష్, కండక్టర్ వీరన్న**

నవతెలంగాణ-నెల్లికుదురు

ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం వల్ల ఈ బస్సుకు రావాల్సిన ఆదాయం కంటే తక్కువ ఆదాయం వస్తుందని ఆర్టీసీ డ్రైవర్ బానోతు రమేష్ అన్నారు. ఉచిత ప్రయా ణం మహిళలకు ఇవ్వడం వల్ల సగం ఆదాయమే వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. మా పై అధికారులు చెప్పిన విధంగా మేము నడు చుకుంటామన్నారు. ట్రిప్పుకు కొంతమంది మాత్రమే ప్రయాణించే వారిని బస్సు సౌకర్యం ఉండడంతో ఎక్కువమంది వచ్చారని, మా సంస్థకు ప్రభుత్వం ఎంతో మంది అయితే మహిళలు ఎక్కారో అం తమందికి ప్రభుత్వం చెల్లిస్తుందిగా దానివల్ల మాకు ఎలాంటి ఇ బ్బందులు ఉండవని అన్నారు. దీంతో మహిళలు బస్సులో సంబ రాలు నిర్వహించుకుంటున్నారన్నారు. అధికారులు చెప్పిన విధం గా మేము విధులు నిర్వహిస్తామన్నారు.

సప్న మృతికి నివాళి



నవతెలంగాణ-మహబూబాబాద్

అనారోగ్యంతో మృతి చెందిన కొలిశెట్టి స్వప్న మృతదేహంపై పూలమాల వేసి సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ నివాళి అర్పించారు. శనివారం సూర్యాపేట మండలం యాండ్లపల్లి గ్రామంలో కొలిశెట్టి స్వప్న మృతి పట్ల సీపీఎం సంతాపం ప్రకటించారు. సీపీఎం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టి వెంకన్న కూతురు అయినా కొలిశెట్టి స్వప్న గత కొంతకాలంగా అనారోగ్యంతో భాదపడుతూ హైదరాబాద్ ఆస్పత్రిలో మృతిచెందగా మెట్టినింటికి తరలించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గం సభ్యులు సుర్ణపు సోమయ్య, అలవాల వీరయ్య, జిల్లా కమిటీ సభ్యులు సమ్మెతి రాజమౌళి, బొమ్మిన అశోక్ కుమార్, ఖమ్మం జిల్లా సీపీఎం నాయకులు తుమ్మ విష్ణువర్ధన్, డోర్నకల్ మరిపెడ మండల కార్యదర్శిలు ఉప్పనపెల్లి శ్రీనివాసరావు, దుండి వీరన్న, బొబ్బ వెంకటరెడ్డి, పెరుమాండ్ల సంకీస, జోగ్య తండా సర్పంచులు బొబ్బలక్ష్మి అంగోత్ సరోజా వెంకన్న నాయక్, బాణాల రాజన్న, జేవీఆర్ గుండు రవి, సంకీస ఎంపీటీసీ తుమ్మ వెంకటరెడ్డి, టీఆర్ఎస్ నాయకులు మంద వీరారెడ్డి, కాశం వెంకన్న, కాంగ్రెస్ మండల నాయకులు ఆనంతుల ఉపేందర్, నాగన్న సీపీఎం నాయకులు ఎండి నవాబ్ కోర్ని శ్రీను దోమల శ్రీను లు పాల్గొని సంతాపం తెలిపారు.

ఈఎంఆర్ఎస్ క్రీడా పోటీలలో సత్తా చాటిన విద్యార్థులు



నవతెలంగాణ-బయ్యారం

రాష్ట్రస్థాయి సెకండ్ ఈఎంఆర్ఎస్ క్రీడా పోటీలలో మండల కేంద్రంలోని నామాలపాడు ఈఎంఆర్ఎస్ విద్యార్థులు తమ సత్తాను చాటుకున్నారు. ఈ నెల 5 నుండి 8 వరకు సిరిసిల్లలో జరిగిన రెండవ రాష్ట్రస్థాయి ఈఎంఆర్ఎస్ క్రీడా పోటీలలో ఉత్సాహంగా పాల్గొని రెజ్లింగ్, బాక్సింగ్, అథ్లెటిక్, యోగ పోటీలలో తమ ప్రతిభను కనబరిచి బంగారు పతకాలు రెండు, వెండి పతకాలు రెండు, కాంస్య పతకాలు 3 మొత్తం ఏడు పతకాలు సాధించి విద్యార్థులు తమ ప్రతిభను కనబరుచుకున్నారు. అభిలాష్, వీరేష్, చరణ్ విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. పతకాలు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ కే.రవిబాబు, వైస్ ప్రిన్సిపాల్ గీత, పిఈటి విజయనిర్మల, అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.

ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం

- మాజీ మంత్రి ఎర్రబెల్లి



నవతెలంగాణ-పెద్దవంగర

రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం సాగిస్తామని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల ఓటమి తర్వాత మొదటిసారి మండలానికి వచ్చిన ఆయనను చూసి కార్యకర్తలు భావోద్వేగానికి గురయ్యారు. వారిని సముదాయిస్తూ ఎర్రబెల్లి కార్యకర్తలకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ శ్రేణులు ఎవరు బాధపడొద్దని, కార్యకర్తలకు అండగా ఉంటానన్నారు. పదవిలో ఉన్నా, లేకపోయినా నియోజకవర్గ ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, వారి కష్ట సుఖాల్లో అండగా ఉంటానని చెప్పారు. ఎన్నికల్లో తనకు సహకరించిన పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, సీనియర్ నాయకులు శ్రీరామ్ సుధీర్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ కుమార్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పాలకుర్తి యాదగిరిరావు, నాయకులు రాజు, సోమన్న, రాము, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీని కలిసిన రిజిస్టార్



నవతెలంగాణ-మహబూబాబాద్

వరంగల్ ఉమ్మడి జిల్లా గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రిజిస్ట్రేషన్ శాఖ ఉమ్మడి జిల్లా రిజిస్టర్ హరికోట్ల రవి వరంగల్ మాజీ ఎంపీ రామ సహాయం సురేందర్ రెడ్డిని కలిశారు. వరంగల్, ఖమ్మం ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ ఎమ్మెల్యేల గెలుపులో కీలక పాత్ర పోషించిన సురేందర్ రెడ్డిని రవి కలవడం రాజకీయంగా ఆసక్తి రేకెత్తిస్తుంది.

ఆర్ఎస్‌ను కలిసిన ప్రముఖ వ్యాపారవేత్త...

మరిపెడ : మాజీ యంపి రామ సహాయం సురేందర్ రెడ్డిని మరిపెడకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ఉప్పల వెంకటేశ్వర్లు శనివారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా ఆయనను కలిశారు. ఈ సందర్భంగా సురేందర్ రెడ్డిని వారు ఘనంగా సన్మానించారు.వారివెంట కాంగ్రెస్ జిల్లానాయకులు నూకల శ్రీరంగారెడ్డి, వరంగల్ జిల్లారిజిస్ట్రార్ హరికోట్ల రవి, వ్యాపారవేత్త ఉప్పల వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాలి

- ఎస్సై అరుణ, లిటిల్ ఫ్లవర్ కరస్పాండెంట్ దేవేందర్ రెడ్డి



నవతెలంగాణ-తొర్రూరు

భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకుంటూ భావి తరాలకు అందించాల్సిన అవసరం ఉందని తొర్రూరు మహిళా ఎస్సై అరుణ అన్నారు. శనివారం స్థానిక లిటిల్ ఫ్లవర్ స్కూల్లో ట్రెడిషనల్ డే వేడుకలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. చిన్నారులు సాంప్రదాయ దుస్తుల్లో కనివిందు చేశారు. అన్ని పండుగలకు సంబంధించిన పిండివంటలతో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను తల్లిదండ్రులు, అతిథులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఎస్సై అరుణ మాట్లాడుతూ అన్ని పండుగలు కలిపి ఒకే రోజు చేసినంత ఆనందోత్సవ అనుభూతి కలిగిందన్నారు. కరస్పాండెంట్ హనుమాన్ల దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలు గొప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు నాగిరెడ్డి, సంపత్, ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు మమత, శోభ, రమ, రజని, స్వాతి, స్వామి ని, అరుణ, రాధిక, రోజా, చందన, శ్రీమతి, గీత, రామ్మూర్తి, ఓం ప్రకాష్, శ్రీనివాస్, పి ఈ టి లు లింగయ్య, దిలీప్, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రైతాంగానికి నష్టపరిహారం అందించాలి

- అఖిల భారత రైతు కూలీ సంఘం డిమాండ్



నవతెలంగాణ-మహబూబాబాద్

ఖరీఫ్ సీజన్లో అధిక వర్షాల వలన పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే బాబన్న డిమాండ్ చేశారు. శనివారం మహబూబాబాద్ మండలం కంబాలపల్లి గ్రామంలో తడిసిన ధాన్యాన్ని పరిశీలించి మాట్లాడారు. వర్షాల మూలంగా రెండోసారి వేసిన పత్తి, మొక్కజొన్న పూత కాత దశలో పరుషాల మూలంగా పంటలు పూర్తిగా దెబ్బతినిపోయి. రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అయినా రైతుల కష్టాలను, కన్నీళ్లను అర్థం చేసుకొని నష్టపోయిన పంటలను సమగ్ర సర్వే నిర్వహించి. రైతాంగానికి తక్షణమే పంటల బీమా పథకాన్ని అమలు చేస్తూ మొక్కజొన్న, పత్తికి ఎకరానికి 30 వేలు, మిర్చికి ఎకరానికి లక్ష రూపాయలు, వరి పంటలకు ఎకరానికి 50వేల రూపాయలు నష్టపరిహారం అందించాలని కోరారు. పంట రుణాల్ని మొత్తాన్ని మాఫీ చేయాలని రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోఅఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులూ లింగంపల్లి లింగయ్య, నాయకులు బాలు, కనుగంటి పుల్లయ్య, యాకయ్య, వెంకన్నలు పాల్గొన్నారు.

హైదరాబాద్ తరలిన కాంగ్రెస్ శ్రేణులు



నవతెలంగాణ-మరిపెడ

డోర్నకల్ నియోజకవర్గ నూతన ఎమ్మెల్యేగా డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మరిపెడ టౌన్ అధ్యక్షులు షేక్ తాజుద్దీన్ ఆధ్వర్యంలో శనివారం మరిపెడ టౌన్ నుండి వంద మంది కాంగ్రెస్ కార్యకర్తల హైదరాబాదుకు తరలి వెళ్లారు. డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన జాటోతు రామచంద్రనాయక్‌ను మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నరెడ్డి భరత్ చంద్ర రెడ్డి నివాసంలో మరిపెడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ అజీజ్, కుడితి వెంకట్ రెడ్డి, నాణ్య నాయక్, షేక్ సల్మాన్, సయ్యద్ షానవాజ్, ముదిరెడ్డి పవన్ రెడ్డి, గంట్ల మణిపాల్ రెడ్డి, దేవర శెట్టి నిర్మల్ రాజు, దేవర శెట్టి కృష్ణ మూర్తి,కోమటి రమేష్, షేక్ వలి, షేక్ ఆషిక్, మహమ్మద్ సాజిద్, మహమ్మద్ సుభాని, మహమ్మద్ గౌస్, షేక్. యాకూబ్ పాషా, డీజే వెంకన్న, బంక ప్రమోద్ కుమార్, కారంపొడి చరణ్, వెంకట సాయి, సురేష్ నాయక్,జతోతు నెహ్రూ, మిటు, కన్న, నరేష్, కొమ్మునబోయన బిక్షం,మేకల కృష్ణ, విష్ణు నాయక్, గామ్య నాయక్. తదితరులు పాల్గొన్నారు.

మొక్కు తీర్చుకున్న కాంగ్రెస్ కార్యకర్త



నవతెలంగాణ-బయ్యారం

తెలంగాణ ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసినందుకు శనివారం కాంగ్రెస్ పార్టీ మండల కార్యకర్త తన మొక్కు చెల్లించుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కాంగ్రెస్ పార్టీ వీరాభిమాని బంగారు వీరన్న మొక్కుకొని తన మొక్కును చెల్లించుకున్నారు. మండల కేంద్రంలోని శ్రీ భ్రమరాంబిక సహిత మల్లికార్జున స్వామి దేవాలయం హుండీలో వేయి రూపాయలు వేస్తానని మొక్కుకోని ఆ మొక్కుని చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల సీతారాం రెడ్డి, సీతయ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మురళి నాయక్ పై ఎన్నో ఆశలు

- మానుకోట దిశా దశ మార్పుకు నాంది
- అక్రమ దందాలలో రాజకీయ జోక్యం
- పరిపాలన ఇక కత్తి మీద సామే



నవతెలంగాణ-మహబూబాబాద్

చరిత్రలో కనివిని ఎరుగని మెజార్టీతో గెలిచి మానుకోట నుండి హైదరాబాద్ అసెంబ్లీకి వెళ్లిన డాక్టర్ భూక్య మురళి నాయక్‌పై మానుకోట ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. మానుకోట నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి మురళి నాయక్ ఆసరా ఇస్తాడని అంటున్నారు. స్వతహాగా డాక్టర్ అయినా మురళి నాయక్ మానుకోట నియోజకవర్గంలో పేరుకుపోయిన దందాలకు చెక్ పెడతాడని ప్రచారం జరుగుతుంది.గతదశాబ్ద కాలంగా నియోజకవర్గంలో పేరుకుపోయిన సమస్యలకు ఆయన పరిష్కారం చూపుతారని ఆశిస్తున్నారు. నియోజకవర్గం ప్రజలు ఆయనకు రాజుగా పట్టాభిషేకం చేసినప్పటికీ సైన్యం మంత్రివర్గం ఆయనకు లేకుండా పోయింది. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ప్రధాన పదవులలో టిఆర్ఎస్ నాయకులే ఉన్నారు. సర్పంచులు, ఎంపీటీసీలు మెజార్టీగా టిఆర్ఎస్‌కు చెందిన వారే ఉన్నారు. కేవలం ప్రజలు మాత్రమే మురళి నాయక్ వెంట ఉన్నారు. రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలలో మెజార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, వార్డ్ కౌన్సిలర్లను గెలిపించుకోవాల్సిన బాధ్యత ఆయన పైనే ఉంది. వారిని గెలిపించుకోవాలంటే నిజమైన కాంగ్రెస్ కేడర్‌ను ఎంపిక చేసుకొని గెలిపించుకొని మానుకోట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించవలసి ఉంటుంది. అంతకంటే ముందే ఆయన తనను గెలిపించిన ప్రజలకు కృతజ్ఞత సభ నిర్వహిస్తారా..? గ్రామ గ్రామన పర్యటిస్తారా..? అనేది వేచి చూడాల్సిందే రాజకీయాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు రాజకీయ పార్టీలు ఉద్యోగులు ప్రజాసంఘాలు ఆయన గెలుపులో కీలక పాత్ర పోషించాయి. ఈ అన్ని వర్గాల ప్రజలను సమన్వయపరుస్తూ పరిపాలనను ప్రగతి పథంలో నడిపించవలసి ఉంటుంది. మరోపక్క బలమైన ప్రతిపక్షాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుంది. ప్రతి అభివృద్ధి సంక్షేమ పథకంలో 6 గ్యారంటీల అమల్లో ప్రతిపక్షాలు చేసే ఆరోపణలు విమర్శలు నిందలను తిప్పికొట్టవలసి ఉంటుంది.అందుకు ఆయనకు సమర్థవంతమైన కార్యవర్గం అవసరం ఉంటుంది. ఇదంతా నిర్మాణం చేసుకొని ప్రజల్లోకి వెళ్ళవలసి ఉంటుంది. ఎమ్మెల్యేగా పోటీ చేసిన క్రమంలో ఆయన నిర్మాణాత్మకంగా తన ప్రచారాన్ని నిర్మించుకోవడంలో సఫలీకృతం అయ్యారు. కేవలం ఒక నెల రోజుల కాలంలోనే నియోజకవర్గంలోని ప్రజల మనసును అభిమానాన్ని గెలుచుకుని డాక్టర్ మంచి చేస్తాడని నమ్మకం చూరగొన్నాడు.ఆ నమ్మకాన్ని కొనసాగించవలసి ఉంటుంది. అందుకు ఆయన నిరంతరం శ్రమించక తప్పదు.

అక్రమ వ్యాపారాల్లో రాజకీయ జోక్యం

ప్రధానంగా మహబూబా జిల్లా కేంద్రంలో శివారు కాలనీలో పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇంటి నెంబర్లు ఇవ్వాల్సి ఉంది. పొట్ట చేత పట్టుకొని వలస వచ్చిన కార్మికులకు గుర్తింపు కలిగించవలసిన అవసరం ఉంది. మానుకోట ట్రాఫిక్ సమస్య పద్మవ్యూహాన్ని తలపిస్తుంది. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి అధికార పార్టీలు అధికారులు ఎన్నో ప్రయోగాలు చేసినప్పటికీ అన్ని విఫలం అయ్యాయి. మరొకటి పార్కింగ్ సమస్య ప్రధాన సమస్యగా ఉంది. పార్కింగ్ లేకపోవడంతో రోడ్లపైనే వాహనాలు పార్కింగ్ చేయడం మూలంగా సమస్య ఏర్పడుతుంది. ఫుట్పాత్, తోపుడు బండ్ల కార్మికులకు అడ్డాలు లేకుండా పోయాయి. నిరుద్యోగులకు ఉపాధి కల్పించడానికి ఒక్క పరిశ్రమ కూడా మానుకోట నియోజకవర్గంలో లేదు. మానుకోట మున్సిపాలిటీలోకి పేరుకుపోయిన సమస్యలే ఎన్నో కోతులు కుక్కలు శివారు కానీల అంతర్గత రహదారులు వీధిలైట్లు మురికి కాలువలు దోమల నివారణ అపరిశుభ్రత తొలగింపు మున్సిపల్ పరిధిలో ఉన్న గిరిజన తండాల సమస్యల పరిష్కారం అనేది ప్రధాన సమస్యగా ఉంది. అక్రమ నిర్మాణాలు తలకు మించిన సమస్యగా మారింది. రియల్ ఎస్టేట్ వ్యాపారాలు, భూ పంచాయతీలు ప్రభుత్వ భూముల దురాక్రమణ గుట్కా, మట్కా, బెల్లం, ఇసుక, మట్టి, బియ్యం, జిలెటిన్ స్టిక్స్‌దందాలు షరా మామూలుగా మారాయి. అన్ని దందాల వెనుక రాజకీయ నాయకుల హస్తం ఉండి వారిని అధికార యంత్రాంగం ఏమి చేయలేకపోయింది. అంతేగాక అక్రమ వ్యాపారాలు జీరో వ్యాపారాలు జోరుగా సాగుతున్నాయి. ఈ అన్ని వ్యాపారులకు కేంద్ర బిందువుగా రాజకీయ నాయకులు ఉన్నారు. ఈ నాయకులను కట్టడం చేస్తూ ప్రజలకు మంచి చేకూర్చేపనులను కొనసాగిస్తారా ..? కార్యక్రమాలు ఏంటి..? అని ప్రజలు ఆశతో ఎదురుచూస్తున్నారు.

సోనియా జన్మదినం రోజే తెలంగాణలో రెండు గ్యారెంటీలు అమలు



నవతెలంగాణ-మహబూబాబాద్

ఆరోగ్యశ్రీ పథకం నిరుపేదలకు వరంగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలలో నేటి నుండి ఆరోగ్యశ్రీ పథకం అమల్లోకి వస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకం క్రింద 5 లక్షల వరకు ఉచితంగా వైద్య సౌకర్యం పొందే వారని, నేటి నుంచి 10 లక్షల వరకు కార్పొరేట్ స్థాయిలో ఉచితంగా వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకుంటుందన్నారు. జిల్లాలో ఐదు ప్రైవేట్ హాస్పిటల్స్ మూడు ప్రభుత్వ హాస్పిటల్స్ ఉన్నాయని ఆరోగ్యశ్రీ పరిధిలో 2.40 లక్షల కార్డులో ఉండగా 7.50 లక్షల మంది లబ్ది చేకూరనున్నదన్నారు. ఈ పథకం వలన సాధారణ వైద్యంతో పాటు కార్పొరేట్ స్థాయిలో ఉచితంగా వైద్యం అందుతుందన్నారు. కార్డు లేని వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి సన్యాసయ్య, మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి, డిఎస్‌పి సత్యనారాయణ,ఆరోగ్యశ్రీ సంతోష్ కుమార్,టీఎన్జీవో అధ్యక్షుడు శ్రీనివాస్, సిడివి ఓ డెబోరా, డాక్టర్లు, వైద్య, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉచిత ప్రయాణం మహిళలకు రక్షణ : కలెక్టర్ శశాంక

ఆర్టీసీ బస్సులలో బాలబాలికలకు మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం భద్రతకు చిహ్నంగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. శనివారం రాష్ట్ర ప్రభు త్వం ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం కార్యక్రమాన్ని ప్రారంభించగా జిల్లా కేంద్రంలో ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ కార్యక్రమాన్ని జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా బాలికలు మహిళలు ఆనందం వ్యక్తం చేసి ప్రజా ప్రతినిధులకు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి డిపో మేనేజర్ శివప్ర సాద్, రవాణాశాఖ అధికారి వెంకన్న, డిఇఓ రామారావు తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం : మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కంబాల ముసలయ్య, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి అధ్వర్యంలో శనివారం సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, వివిధ గ్రామాల అధ్యక్షులు, కార్యదర్శులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేటలో జన్మదిన వేడుకలు...

మండలంలోని కొత్తపేట గ్రామ పంచాయతీలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు గ్రామ అధ్యక్షుడు కారు బోతుల రామ్మూర్తి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్, సొసైటీ డైరెక్టర్ చాగర్లమూడి భాస్కర్, జిల్లా నాయకులు వడ్లమూడి సురేష్, కడియాల వెంకటరామయ్య, రావురి రామచంద్రయ్య, బానోత్ పంతులు, బొగ్గారపునాగేశ్వరావు, బొమ్మ కంటి రాంబాబు, బుర్ర దుర్గారావు, చాట్ల సంపత్, కన్నెగంటి చారి, మాతంగి ఉపేందర్, పసుపులేటి సతీష్, కస్తాల శ్రీను, బుర్ర శంకర్, కపిరియా, ఎర్ర బాబురావు, రాందాస్, వెం కట్రావు, సుక్కయ్య, గట్టు శ్రీను పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలో రెండు అమలు..

చిన్నగూడూరు : కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను ప్రభుత్వం ఏర్పడ్డాక రెండు రోజుల్లోనే మహాలక్ష్మి, ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం, చేయూత రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారని డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ అన్నారు. సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వల్లూరి కృష్ణ రెడ్డి, వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న, తెలంగాణ ఉద్యమకారుడు చిత్తారి సోమన్న, ఆధామ్, బిక్కు నాయక్, నర్సయ్య, శంకరయ్య, యూత్ మండల అధ్యక్షులు వెంకన్న, జీవన్, జంహగిర్ పాషా, శ్రీకాంత్, ఉప్పలయ్య శ్రీనివాస్, వెంకన్న, శంకర్, బుచ్చి మల్లయ్య, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం చర్యలు : సరస్వతి, పరిమళ

తొర్రూరు : నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత ది శగా చర్యలు చేపట్టిందని మున్సిపల్ కమిషనర్ సరస్వతి, ఆర్టిసి డిపో మేనేజర్ పరిమళ అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళా సాధికారత దిశగా మహిళల ఉచిత ప్రయాణం సౌకర్యం దోహదపడుతుందన్నారు. మహిళలు ఈసదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ ఆధ్వర్యంలో శనివారం డివిజన్ కేంద్రంలోని పార్టీ క్యాంపు కార్యాలయంలో కేక్‌కట్ చేసి, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు భూసాని రాము, తూనం రోజా ప్రభుదాస్, నర్కోటి గజానంద్,కాంగ్రెస్ జిల్లా నాయకులు పెదగాని సోమయ్య,జలకం శ్రీనివాస్, అచ్చిరెడ్డి,ధారావత్ సోమన్న, కొమురయ్య, బిక్షం గౌడ్, అలువాల సోమయ్య,తూనం శ్రావణ్ కుమార్,మహిళా బ్లాక్ అధ్యక్షురాలు పింగిలి ఉష, మండల అధ్యక్షురాలు బూర్గుల ప్రశాంతి, ఉపాధ్యక్షురాలు శ్రీలం హరిత, కాంగ్రెస్ మండల నాయకులు నరేందర్ రెడ్డి,జిలకర సురేందర్, బొమ్మనబోయిన వెంకన్న యాదవ్, రామ్మూర్తి యాదవ్, మల్లేష్ గౌడ్, కర్ర అశోక్ రెడ్డి, బిజ్జాల ప్రసాద్,కిషన్ యాదవ్,ఉపాకర్ రాజు,దీకొండ శ్రీనివాస్,తండ రవి యాదవ్, వెంకటాచారి,ముదసాని సురేష్, దీకొండ మధు,మనోహర్, సాయి ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదినం పురస్కరించుకొని కేక్‌కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు దస్రు నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు రావుల మురళీ, బండారు దయాకర్, మాజీ ఎంపీపీ సురేందర్, సర్పంచ్ బట్టు శ్రీను,ఓలం రమేష్, చిదురాల వసంతరావు, ఎండీ రఫీ ఖాన్, దమరకొండ ప్రవీణ్, సమ్మయ గౌడ్,ఉపసర్పంచ్ వెంకన్న, కళ్లెం శ్రీను, ఎంపీటీసీ బాలు నాయక్, మల్సూర్ నాయక్,సక్రం నాయక్, రాంచంద్రు, రామచందర్,ఆయ్యుబ్ ఖాన్, ఏలెందేర్, ఎండీ తజొద్దిన్,బాదవత్ నరేశ్, చిట్ల సంపత్, సర్పంచ్ వెంకన్న, సుధాకర్, శ్రీనివాస్ రెడ్డి, పరంకుషం శ్రీహరి, చిన్న వెంకన్న,సర్పంచ్ శ్రీను, కొమరయ్య గౌడ్, పొకల శ్రీనివాస్, నరేశ్, బాధ్య, బల,హనుమ, ఎండీ రషీద్ ఖాన్,యకంతం, కానుకల రాంబాబు, విజేందర్, పర్కాల కుమార్,అల్లం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

గంగారం : మండల కేంద్రంలోని ఎంపీపీ సువర్ణపాక సరోజన జగ్గారావు అధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ వైస్ ఎంపీపీ మెడిగ వీరభద్ర పోతయ్య ప్రధాన కార్యదర్శి రాధరపు కొమురయ్య, స్థానిక సర్పంచ్ చింత సారక్క, మడగూడ సర్పంచ్ సుంచా వెంకట్ లక్ష్మి, పార్టీ సీనియర్ నాయకులు గిరగానీ శంబయ్య, ముడిగా పోతయ్య, జున్ను అశోక్, రాధారపు కొమురయ్య మహిళ అధ్యక్షురాలు ఈసం నరసక్క, యూత్ మండల అధ్యక్షులు మొడిగా విజయ్ గుండగాని శ్రీధర్, బాలు, వెంకన్న, అశోక్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

గూడూరులో రెండు వర్గాలుగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

గూడూరు : గూడూరు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రెండు వర్గాలుగా వేరువేరుగా గూడూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేశారు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పనులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి, జిల్లా నాయకులు మాధవ పెద్ది అమరేందర్ రెడ్డి, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కంకటి ఉప్పలయ్య, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి యాకుబ్ పాషా, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోరే కుమారస్వామి, కన్నేబోయిన వెంకన్న, బుర్ర జోగులు, మాజీ ఎంపీటీసీ చల్లా వెంకట్ రెడ్డి, బొల్లెపల్లి సర్పంచ్ సురేష్, చాపల నగేష్, గాజుల గట్టు గ్రామ పార్టీ అధ్యక్షులు ఎలికట్టి వెంకన్న, బ్లాక్ ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి, రాములు తండ సర్పంచ్ గుగులోత్ సుగుణ లక్ష్మణ్ నాయక్, రాములు తండ గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ గోదాసి వెంకన్న, టౌన్ అధ్యక్షుడు రాసమళ్ళ యాకయ్య, బానోతు హరి నాయక్ పాల్గొన్నారు.

మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...

మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ పుట్టినరోజు పాలాభిషేకం చేసి కేక్‌కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మాధవపెద్ది రమేష్ చందర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిట్టె వెంకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లికొండ మధు, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు చంటి స్వామి, యూత్ ప్రధాన కార్యదర్శి ఎడ్ల నరేష్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కొమ్మాలు, మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రసూల్, మండల నాయకురాలు ఐలబోయిన సమ్మక్క, జిల్లా నాయకులు రమణ రెడ్డి, మండల ప్రచార కార్యదర్శి ఎలమందల శ్రీను, ముత్యం లక్ష్మినారాయణ, బాసు సర్పంచులు మంగిలాల్, బాలునాయక్, యాకయ్య,పూజారి శంకర్, గోపగాని మహేందర్, పానుగంటి వీరస్వామి, నియోజక వర్గ యూత్ ప్రధాన కార్యదర్శి శివ, తండా శ్రీహరి, బోడ శంకర్‌లు పాల్గొన్నారు.

గార్ల : కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, జడ్పీటీసి జాటోత్ ఝాన్సీలక్ష్మీ, పిఏసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు గుండా వెంకటరెడ్డి, శీలం శెట్టి ప్రవీణ్ కుమార్,సర్పంచ్ అజ్మీర బన్సీలాల్,మాజీ సర్పంచ్ జాటోత్ రమేష్, నాయకులు జి.శ్రీను, బి.హతిరాం, బి.రవి,బి.సుందర్,పఠాన్, కోలా కుమార్, రాజశేఖర్, నాగరాజు, పాషా,గంగా, వినోద, కార్యకర్తలు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీకి సేవ చేయడంలో సోనియా గాంధీ చేసిన కృషిని ముల్కనూరు ఎంపీటీసి మాళోత్ వెంకట్ లాల్, కాంగ్రెస్ నాయకులు టి.కృష్ణ గౌడ్ లు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పి.రామారావు, శంషాద్ భేగం, బి.హతిరాం, డికొండ రాము, సాయి తదితరులు పాల్గొన్నారు. జెడ్పీటీసి జాటోత్ ఝాన్సీలక్ష్మీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద, దుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందని అందుకు రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు బస్సు లో ప్రయాణం ఉచితంగా కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు టి.కృష్ణ గౌడ్,షంషాద్ బేగం,దికోండ రాము,ఐలేష్,కుమారస్వామి తదితరులు ఉన్నారు.

తొర్రూర్ రూరల్ : వెలికట్ట గ్రామంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను దొడ్డ వినయ్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దీకొండ యాకన్న. ఉప సర్పంచ్, వార్డు సభ్యులు పబ్బుల రాము, కనుకుట్ల కుమారస్వామి ఉపాధ్యక్షులు,వీరమనేని రమేష్ యూత్ అధ్యక్షులు, అన్నపురపు వెంకన్న గౌడ్, బందు వెంకన్న బందు రాహుల్, బందు కిషోర్, యూత్ నాయకులు గొల్లపెల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగర : కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు చిలుక దేవేంద్ర సంజీవ రావు ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఫ్లెక్సీ లకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కరుణాకర్ రెడ్డి, శ్రీనివాస్, వినోద్, వీరారెడ్డి, జ్యోతి, వెంకటమ్మ, యాకన్న, కిషోర్, రాజు, మరియమ్మ, రజియా, కవిత, సతీష్, మహేష్, ప్రశాంత్ రెడ్డి, రమా, మంజుల, యశోద, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు : కాంగ్రెస్ పార్టీ నాయకుడు గాండ్ల సంజీవ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అన్నదాన కార్యక్రమాన్ని స్థానిక కౌన్సిలర్ తూనం రోజా ప్రభుదాస్, 8 వార్డు కౌన్సిలర్ నర్కూటి గజానంద్ కాంగ్రెస్ యువ నాయకులు తూణం శ్రవణ్ కుమార్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తూనం శ్రావణ్ కుమార్, అచ్చిరెడ్డి, ధారావత్ సోమన్న, తాళ్ల పెల్లి బిక్షం గౌడ్,అలువాల సోమయ్యకర్ర అశోక్ రెడ్డి, కల్లూరి కుశాల్, బిజ్జాల ప్రసాద్,భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురు : పార్టీ మండల అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, వైస్ ఎంపీపీ జెల్ల వెంకటేష్ ఆధ్వర్యంలో సోనియా జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుగులోతు బాలాజీ నాయక్, పార్టీ ప్రధాన కార్యదర్శులు కాసం లక్ష్మారెడ్డి, మద్ది రాజేష్, మాజీ బ్లాక్ అధ్యక్షుడు నాయిని సత్యపాల్ రెడ్డి, కాచికల్ సర్పంచ్ శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోకుల అశోక్ యాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొంపల్లి శ్రీశైలం యాదవ్, తొర్రూర్ ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ జిలకర యాదాద్రి, ఇట్టే దేవేందర్ రెడ్డి, దేవేందర్ రావు, బాలాజీ నాయక్, కొప్పు శ్రీనివాస్ వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, మండల, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

పెద్దవంగర : కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి సైదులు గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్ యాదవ్, పట్టణ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అనపురం శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్, బానోత్ సీతారాం నాయక్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు చిలుక దేవేంద్ర సంజీవ రావు, సతీష్ రెడ్డి, వినోద్, స్వామి, పవన్, చెరుకు యాకయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురు : మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ నాయిని శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని స్థానిక విశ్రాంతి భవనంలో నిరుపేదలకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లికుదురు టౌన్పార్టీ అధ్యక్షుడు రత్నపురం యాకయ్య, నైనాల మాజీ సర్పంచ్ నాయిని శ్రీపాల్ రెడ్డి, నాయకులు తూళ్ళ ప్రణయ్ కుమ్మరికుంట్ల మౌనేందర్, వరిపల్లి పూర్ణచందర్, మాజీ ఎంపీటీసీ నరేష్, సలుగు పూర్ణచందర్, అరుణ్ కుమార్, సట్ల యాకయ్య, దండంపల్లి సైదులు, యాకయ్య పిట్టల మురళి, హెచ్చు రవి, సోమయ్య శ్రీనివాస్ రెడ్డి పెరుమండ్ల సాగర్ రంగస్వామి కిషన్ నాయక్ హెచ్చు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలకు వినియోగించుకోవాలి : వాంకుడోత్ ఈశ్వరి



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్పించిన ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణాన్ని మహిళలు ఆర్థికవనరులు ఉపాధి అవకాశాలు పెంచుకోవడానికి వినియోగించుకోవాలి గతంలో మహిళలు సుదూర ప్రాంతాలకు ఉపాధి అవకాశాలు వచ్చినప్పటికీ బస్ చార్జీలకు భయ పడి వెళ్లే వారు కాదు ఇప్పుడు ఆ పరిస్థితి లేదు మహిళలు పొద్దున వెళ్లి సాయంత్రం వరకు పని చేసుకొని ఏ రాత్రి అయినా ఇంటికి చేరే అవకాశం ఉంది.

నిరుద్యోగ మహిళలకు ఉపయోగం : తూముల రాశి

ఆర్టీసీలో మహిళలకు సీఎం ప్రాధాన్యత ఇవ్వడం ఉచిత ప్రయాణం కల్పించడం హర్షనీయం నిరుద్యోగ యువతకు ఉచిత ప్రయాణం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది ఇంటర్వ్యూలకు వెళ్లడానికి పరీక్షలు రాయడానికి ఇది ఉపయోగపడుతుంది గతంలో బస్ చార్జీలకు అవస్థపడి అన్ని ఇంటర్వ్యూలకు వెళ్లలేకపోయే దాన్ని ఇప్పుడు అన్ని ఇంటర్వ్యూలు అన్నీ పరీక్షలు రాసుకోవడానికి ఉచిత ప్రయాణం ఉపయోగపడుతుంది.

అవసరానికి మహిళలు వినియోగించుకోవాలి : గోవిందమ్మ

ఉచిత ప్రయాణం అవసరానికి వినియోగించుకోవాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు సముచిత ప్రాధాన్యత కల్పించి బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించడం ఆనందంగా ఉంది మహిళలు ఆపదలకు సాపదలకు ముఖ్యమైన పనులకు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలి ఉచిత ఉంది కదా అని అనవసర ప్రయాణాలకు కూడదు.

కొడుకు సీఎం మంచి పని చేసిండు పల్లె ముత్తమ్మ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడుకు లాంటోడు మంచి పని చేసిండు ఎప్పుడైనా బస్సు ఎక్కాలంటే ఊరికి పోవాలంటే బస్ ఛార్జ్ గాబరా అయ్యేది చుట్టాలను పక్కాలను అరుసుకోవాలంటే చార్జీల భారంతో పోయేదాన్ని కాదు ఇప్పుడు పండుగలు పాపాలు చుట్టాలు పక్కలు అందరిని మంచిగా అరుచుకొని చూసుకొని వస్తా.

నవతెలంగాణ 5
జయశంకర్ ములుగు - భూపాలపల్లి
ఆదివారం | డిసెంబర్ 10, 2023 | www.navatelangana.com

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎంతో మేలు

నవతెలంగాణ-చిట్యాల



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలో భాగంగా మహాలక్ష్మి పథకం మహిళలకు ఎంతో ఉపయోగపడుతుందని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఉచిత బస్సు ప్రయాణ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని ప్రారంభించి సంబరాలు జరుపుకున్నారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు గ్యారంటీలలో భాగంగా మహిళలకు సంబంధించి మహాలక్ష్మి పథకం ఉచిత బస్సు ప్రయాణాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించడం పట్ల ఆయనకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణాన్ని సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా ప్రారంభించడం గొప్ప విషయమన్నారు. మహిళలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చిలక రాజ కొమురు, జిల్లా ఉపాధ్యక్షులు తడక కుమార్, మండల నాయకులు నక్క భాస్కర్, జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ ఏకు రవి, బీసీ సెల్ మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్, కంకణాల శంకర్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

నవతెలంగాణ-గోవిందరావుపేట



ఆరు గ్యారెంటీల్లో భాగంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం శనివారం నుండి ప్రారంభం కావడం జరిగిందని మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మద్దాల నాగమణి అన్నారు. శనివారం మండల కేంద్రంలో మహిళలకు ఫ్రీ బస్సు ప్రయాణం బస్సును కొబ్బరికాయ కొట్టి పూజతో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ ఎక్స్ప్రెస్ పల్లె వెలుగు బస్సుల్లో మహిళలు రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడినుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణం చేయవచ్చన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య జిల్లా యూత్ ఊపాధ్యక్షుడు పెండెం శ్రీకాంత్, జిల్లా నాయకులు కణతల నాగేందర్ గారు, సర్పంచ్ లక్ష్మి జోగా నాయక్, జంపాల చంద్రశేఖర్ , రెగుల లక్ష్మణ్, జిల్లా కార్యదర్శి సూది రెడ్డి జయమ్మ, జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు మహిళా నాయకురాళ్ళు, కార్యకర్తలు.ప్రయాణికులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-ములుగు

ప్రభుత్వం అందించే వివిధ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ ఆస్పత్రిలో నిర్వహించిన మహాలక్ష్మి, చేయూత పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ డి.వేణు గోపాల్ తో కలిసి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ప్రభుత్వం రెండు కొత్త పథకాలను ప్రజల కోసం ప్రారంభించడం సంతోషకరమన్నారు. చేయూత పథకం క్రింద రాజీవ్ ఆరోగ్యశ్రీ గరిష్ట పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం క్రింద 1600 రకాల రోగాలకు 1300 ఎంపానల్మెంట్ ఉన్న ఆస్పత్రులలో చికిత్స అందించడం జరుగుతుందని, ఈ రోజు నుండి 10 లక్షల వరకు నగదు రహిత చికిత్స ప్రజలకు అందుబాటులోకి వస్తుందని కలెక్టర్ అన్నారు. మహాలక్ష్మి పథకం క్రింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడి వరకైనా మహిళలు, ట్రాన్స్ జెండర్ లు ఆర్టిసిలోని పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సులలో ఉచితంగా ప్రయాణించవచ్చని, మహిళలు వారి దగ్గర ఉన్న ప్రభుత్వ గుర్తింపు కార్డు బస్సులో చూపించి ఉచిత ప్రయాణం చేయవచ్చన్నారు. ఈసందర్భంగా ఉచిత రవాణా వసతిని అందుబాటులోకి తేవడం పట్ల మహిళలు హర్షాతిరేకాలు వెలిబుచ్చుతూ, ప్రభుత్వానికి అనుకూలంగా నినాదాలు చేశారు. అనంతరం మహాలక్ష్మి, చేయూత పథకాలకు సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. మహాలక్ష్మీ పథకం క్రింద ఉచిత బస్సు ప్రయాణాన్ని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించి మహిళలతో కలిసి ములుగు ఏరియా ఆస్పత్రి నుండి గట్టమ్మ దేవాలయం వరకు కలెక్టర్ బస్సు లో ప్రయాణించారు. బస్సులోని మహిళలకు ఎలాంటి చార్జీలు లేకుండా జీరో ఫేర్‌తో కూడిన మహాలక్ష్మి టికెట్‌లను కలెక్టర్ స్వయంగా అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, డిపో మేనేజర్ సురేష్, డిడబ్లు ఓ ప్రేమలత, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ శాఖామంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సీతక్క

ఉపాధి ఉద్యోగుల సంబరాలు



నవతెలంగాణ- ములుగు

జిల్లా కేంద్రంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ఉద్యోగుల సంఘం తరపున తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖా మంత్రి గా సీతక్క ను ప్రకటించిన సందర్భంగా శనివారం ఉద్యోగులు పరస్పరం సీట్లు పంపిణీ చేసుకుని సంతోషం వ్యక్తం చేశారు.ములుగు లాంటి ఏజెన్సీ జిల్లా నుండి రాష్ట్ర మంత్రివర్యులుగా పేదల పక్షపాతి అయిన దనసరి అనసూయ సీతక్క గ్రామ అభివృద్ధి శాఖ మంత్రిగా ఎదిగినందుకు అదే శాఖలో పనిచేస్తున్నటువంటి ఉపాధి హామీ ఉద్యోగులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా జాక్ చైర్మన్ మాలోతు రాజు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో గత 20 సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో కాంట్రాక్టు పద్ధతిలో ఉద్యోగం చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, టెక్నికల్ అసిస్టెంట్లు ఇంజనీరింగ్ కన్సల్టెంట్ ఏపీవోలు, డిఆర్డిఏ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది కమిషనర్ ఆఫీసులో పనిచేస్తున్న కాంట్రాక్టు సిబ్బంది అందరూ పన్నెండు వేల మంది ఉద్యోగులు సీతక్క నాయకత్వంలో ఉద్యోగాలు మ్యానిఫెస్టో పెట్టిన విధంగా ఉద్యోగాలు పర్మినెంట్ చేస్తారని నమ్మకం వ్యక్తపరిచారు. ఉపాధి హామీ పథకాన్ని సీతక్క ఆధ్వర్యంలో ఇంకా ప్రజలకు ఎక్కువ సేవలు చేస్తామని ఉద్యోగుల ప్రకటన చేశారు. ఈకార్యక్రమంలో ఉపాధి హామీ ఉద్యోగుల జేఏసీ తరఫున జాక్ చైర్మన్ మాలోత్ రాజు , టెక్నికల్ అసిస్టెంట్ల సంఘం నుండి సురేష్, రామయ్య, కంప్యూటర్ ఆపరేటర్ల సంఘం నుండి సర్దార్ శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ ల సంఘం నుండి సురేష్, రఘు, భాస్కర్, సమ్మయ్య, మహిళా ఉద్యోగులు కవిత, మంజుల, కళ్యాణి తదితర ఉద్యోగుల సంఘ బాధ్యులు పాల్గొన్నారు.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం.. మహాదేవ్‌పూర్ లో సంబరాలు..

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

అధికారంలోకి రాగానే మహిళలందరికీ ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తామన్న మాటను కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు అన్నారు. పదవీ చేపట్టిన రెండుజుల్లోనే అమలు చేయడం .సంతోషంగా ఉందన్నారు. ఈసందర్భంగా మహాదేవపూర్ బస్టాండ్ వద్ద శనివారం కాంగ్రెస్ నాయకుల తో కలిసి సంబరాల్లో పాల్గొన్నారు. సోనియమ్మ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి మహిళలందరి తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలోఎంపీపీ రాణిబాయి, మహిహిళా అధ్యక్షురాలు సత్యమ్మ, డైరెక్టర్ ఒడేటి పద్మ, అన్నారం ఎంపీటీసీ దుర్గయ్య, సర్పంచ్ రమాదేవి, శేఖర్‌రెడ్డి, కాళేశ్వరం కాంగ్రెస్ నాయకులు, కామెడీ లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి, మహదేవ్‌పూర్ కాంగ్రెస్ నాయకులు సుధాకర్, కటకంఅశోక్, సమ్మయ్య రామారావు, నాగరాజు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబుకుకు సన్మానం



నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవ్‌పూర్ మండలంలోని కాళేశ్వరం బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు రామగుండం రాజేంద్రప్రసాద్, గ్రామ నాయకులు సత్యనారాయణ, మెట్పల్లి నాయకులు శనివారం మంత్రి డి.శ్రీధర్ బాబును కలిసి సన్మానించి కాళేశ్వరం దేవస్థానం మెమోంటో అందజేశారు.

అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన సీతక్క

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖామంత్రి సీతక్క

నవతెలంగాణ-ములుగు



కొత్త ప్రభుత్వంలో సముచిత మంత్రిత్వ శాఖను కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కృతజ్ఞతలు తెలిపారు. శనివారం అసెంబ్లీ లో ఎమ్మెల్యే గా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం సీతక్క మాట్లాడుతూ ఒక ఆదివాసి గిరిజన కోయ బిడ్డను అయిన నాకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లో పంచాయితీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి గా అవకాశం కల్పించిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటానన్నారు. నన్ను ఆదరించి అక్కున చేర్చుకొని ఎన్ని ప్రలోభాలు పెట్టినా ములుగు ప్రజలు చెక్కు చెదరకుండా మూడు సార్లు ఎమ్మెల్యే గా గెలిపించిన ములుగు ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటా ఎన్నో కష్ట నష్టాలను ఓర్చి అధికారం లేకున్నా నా గెలుపు కోసం నిరంతరం పని చేసిన నా కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు, నా అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని నాపైన పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం ప్రజా సేవలో కొనసాగుతానని సీతక్క తెలిపారు.

ఐఎన్‌టీయూసీకి కాంగ్రెస్ పార్టీ పూర్తి సహకారం ఉంటుంది: మంత్రి శ్రీధర్‌బాబు

ఐఎన్‌టీయూసీ మేనిఫెస్టో విడుదల

నవతెలంగాణ-కోల్ బెల్ట్



కాంగ్రెస్ పార్టీ అనుబంధ సింగరేణి కార్మిక సంఘం సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్ టీయూసీ)కి పార్టీ పూర్తిస్థాయి సహకారాలు ఉంటాయని తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖామంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. ఈనెల 27న సింగరేణిలో జరగనున్న గుర్తింపు సంఘం ఎన్నికల నేపథ్యంలో ఐఎన్‌టీయూసీ మేనిఫెస్టోను మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా హైదరాబాదులో ఎమ్మెల్యే క్వార్టర్స్ లో శనివారం ఆవిష్కరించారు.ఐఎన్‌టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ముందుగా మంత్రిని కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శ్రీధంబాబు మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలను గెలిపించినందుకు సింగరేణి కార్మికులకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అక్టోబర్ నెలలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కోల్ బెల్ట్ పరిసర ప్రాంతాల్లో పర్యటించి ఇక్కడ సింగరేణి కార్మికుల తో ఒక గంట పాటు మాట్లాడి వారి సమస్యలను తెల్సుకుని, పెద్దపల్లి బహిరంగ సభ లో వాటిపరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చిన సంగతి గుర్తు చేశారు. ఈనెల 20 న ఐఎన్ టీయూసీ జాతీయ కార్యదర్శి డాక్టర్ జి. సంజీవ రెడ్డి కోల్ బెల్ట్ లో పర్యటన విజయవంతం చేయాలని కోరారు. యావత్ తెలంగాణ ప్రజానీకం కాంగ్రెస్ పార్టీ పట్టం కట్టిన స్పూర్తితో ఈనెల 27 న జరిగే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలలో ఐఎన్‌టీయూసీని అన్ని ఏరియాలలో భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. డా.సంజీవ రెడ్డి , రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఎనర్జీ మంత్రి భట్టి విక్రమార్క నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కరించటంలో ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో ఎల్లపుడూ ముందుంటుందని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ జాతీయ కార్యదర్శి ఆర్ డి.చంద్ర శేఖర్ , సెంట్రల్ క్యాంపెనింగ్ ఇంచార్జ్ వికాస్ కుమార్‌యాదవ్, భూపాలపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు జోగ బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

30 ఏళ్ల కళ.. నెరవేరిన వేల..







భూపాలపల్లి ఎమ్మెల్యేగా జీఎస్ఆర్ ప్రమాణ స్వీకారం

ఆనందోత్సాహంలో కాంగ్రెస్ కార్యకర్తలు

నియోజకవర్గ వ్యాప్తంగా సంబరాలు

నవతెలంగాణ-భూపాలపల్లి

30 ఏళ్ల ఆయన కళ నెరవేరింది. అసెంబ్లీలోఅడుగు పెట్టాలన్నా సంకల్పం చివరి దశకు చేరింది. ఆయన శ్రమ ఎన్నో సవాళ్ల సమీకరణల నేపథ్యంలో అవకాశం కలిసి వచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభంజనంలో భూపాలపల్లి గడ్డ మీద కూడా అదే గాలి వీసింది. దీంతో ఎమ్మెల్యేగా గెలిచి శనివారం అసెంబ్లీలో మొట్టమొదటిసారిగా ప్రమాణస్వీకారం చేశారు. దీంతో భూపాలపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా కార్యకర్తలు ఆనందోత్సవాల్లో మునిగితేలారు. నాటి ఉమ్మడి వరంగల్ జిల్లా నేటి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గణపురం మండలం బుద్ధారం గ్రామానికి చెందిన గండ్ర సత్య నారాయణరావు 1983లో తెలుగుదేశం గ్రామ కమిటీ అధ్యక్షుడిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. మండల అధ్యక్షుడిగా, ములుగు నియోజకవర్గ సమన్వయ కర్తగా కూడా పని చేశారు. 21 ఏళ్ల వయస్సులోనే బుద్ధారం గ్రామ సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. దాంతో ఆయన దశ తిరిగింది. జడ్పీ వైస్ చైర్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చెర్మన్ గా అవకాశం వచ్చినట్లే వచ్చి చేజారిపోయింది. కాగా, ఆయనది నక్సల్స్ బాధిత కుటుంబం ఇద్దరు సోదరులను అప్పట్లో నక్సలెట్లు కాల్చి చంపారు. అయినా మొక్కవోని ఆత్మవిశ్వాసంతో టీడీపీలోనే కొనసాగుతూ వచ్చారు. ఓ వైపు శత్రువులను సమర్థంగా ఎదుర్కొంటూనే పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ పార్టీ అభివృద్ధి కోసమే పని చేశారు. భూపాలపల్లి నియోజకవర్గంగా ఏర్పడినప్పటి నుంచి మూడుసార్లు ముగ్గురి మధ్య ఉత్కంఠ పోటీలు జరుగగా, ఈసారి మాత్రం ఇద్దరి మధ్య ఉత్కంఠ పోటీ జరిగింది. ఈనే పథ్యంలో మెజారిటీ తలకిందులు అయింది. మొట్టమొదటిసారిగా భూపాలపల్లి నియోజకవర్గంగా ఏర్పడగా, జనరల్‌కు కేటాయించారు. పరకాల నియో జకవర్గం నుంచి విడిపోయి నియోజకవర్గం గా ఏర్పడిన భూపాలపల్లిలో మొదటి సారిగా 2009లో జరిగిన ఎన్నికల్లో టీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సిరికొండ మధుసూదనాచారి పై అప్పటి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి 11,972 మెజారిటీతో గెలుపొందారు. 2014లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిపై టీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సిరికొండ మధు సూదనాచారి 7.214 మెజార్టీతో గెలుపొందారు. 2018 లో అప్పటి ఏఐఎఫ్‌బీ ఎమ్మె ల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు పై కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకట రమణారెడ్డి 15,635 మెజారిటీతో గెలుపొం దారు. ఇదిలా ఉండగా గత నెల 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో నియోజకవర్గంలో మొత్తం 317 పోలింగ్ కేంద్రాలు ఉండగా 2,73,633 ఓటర్లకు గాను 2,24,432 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తంగా భూపాలపల్లిలో 82.02 శాతం పోలింగ్ జరిగింది. ఈసారి నియోజకవర్గ వ్యాప్తంగా 224432, పోల్ కాగా ఈనెల 3న జరిగిన ఎన్నికల ఫలితాలలో బిఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డికి 70417 రాగా కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావుకు 1,23,116 ఓట్లు రాగా 52699 మెజారిటీ తో గెలుపొందారు.ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసిన గండ్ర సత్యనారాయణ రావు ఈనెల 3వ తేదీన ప్రకటించిన తెలంగాణ శాసనసభ ఎన్నికల ఫలితాలల్లో భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుండి భారీ మెజారిటీతో గెలిచిన గండ్ర సత్యనారాయణ రావు శనివారం శాసనసభ మందిరంలో ప్రొటెమ్ స్పీకర్ గా శాసనసభను నడిపిస్తున్న అక్బరుద్దిన్ ఓవైసీ సమక్షంలో ప్రమాణస్వీకారం చేశారు. భూపాలపల్లి నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో ఎన్నికైన నేను నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తానన్నారు. నియోజకవర్గంలో జరిగే అభివద్ధి కార్యక్రమాలను రాజకీయాలకు అతీతంగా నిర్వహిస్తూ, నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేస్తానని తెలిపారు.

ఆనందోత్సాహంలో కార్యకర్తలు..


గత 30 సంవత్సరాలుగా ప్రజాక్షేత్రంలో ఉండి నిత్యం ప్రజా శ్రేయస్సుకు పాటు పడుతూ ఓటమి చెందినప్పటికీ కార్యకర్తల ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ నేను ఉన్నాను అంటూ భరోసా ఇస్తూ మన ధైర్యం నింపిన గండ్ర సత్యనారాయణ రావు ఎమ్మెల్యేగా గెలిచి శనివారం అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేయడంతో కార్యకర్తలు, అభిమానులు ఆనందోత్సాహంలో మునిగితేలారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ జన్మదినం పురస్కరించుకొని నియోజకవర్గంలోని భూపాలపల్లి, గణపురం, రేగొండ, గోరి కొత్తపల్లి చిట్యాల టేకుమట్ల మొగుళ్ళపల్లి శాయంపేట, మండలాల్లో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేస్తూ సంబరాలు జరుపుకున్నారు.

రెండు రోజుల్లో రెండు గ్యారెంటీల అమలు ప్రారంభం: కలెక్టర్ భవేష్‌మిశ్రా



నవతెలంగాణ-భూపాలపల్లి

నూతన ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజులలో రెండు గ్యారెంటి పథకాల అమలు ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా భూపాలపల్లి లోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన మహాలక్ష్మి రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్‌మిశ్రా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఎన్నుకోబడిన ప్రభుత్వం 2 కొత్త పథకాలను ప్రజల కోసం ప్రారంభించడం సంతోషకరమన్నారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడి వరకైనా మహిళలు, ట్రాన్స్ జెండర్ లు ఆర్టిసి లోని పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సులలో ఉచితంగా ప్రయాణించవచ్చన్నారు. మహాలక్ష్మి పథకం కింద వయసుతో నిమిత్తం లేకుండా మహిళలందరికి ఉచిత బస్సు ప్రయాణం ఉంటుందని, త్వరలో మహిళలకు మహాలక్ష్మి స్మార్ట్ కార్డులను అందించడం జరుగుతుందని, అప్పటి వరకు బస్సులలో మహిళలకు జీరో రూపాయల టికెట్లు అందిస్తామన్నారు. మహిళలు వారి దగ్గర ఉన్న ప్రభుత్వ గుర్తింపు కార్డు బస్సులో చూపించి ఉచిత ప్రయాణం చేయవచ్చన్నారు. చేయూత పథకం కింద రాజీవ్ ఆరోగ్యశ్రీ గరిష్ట పరిమితిని 5 లక్షల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగిందని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద 1600 రకాల రోగాలకు 1300 ఎంపానల్మెంట్ ఉన్న ఆస్పత్రులలో చికిత్స అందించడం జరుగుతుందని, ఈరోజు నుండి రూ.10 లక్షల వరకు నగదు రహిత చికిత్స ప్రజలకు అందుబాటులోకి వస్తుందని కలెక్టర్ అన్నారు. అనంతరం మహాలక్ష్మి పథకం చేయూత పథకానికి సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. మహాలక్ష్మీ పథకం కింద ఉచిత బస్సు ప్రయాణాన్ని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించి బస్‌లో ప్రయాణించారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి మధుసూదన్, ఆర్టీసీ డిపో మేనేజర్ లక్ష్మినారాయణ, జడ్పిటిసిలు, ఎంపీపీలు ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, మహిళా అధికారులు సిబ్బంది వివిధ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



ఉచిత ప్రయాణంతో మహిళల ఉత్సాహం...

కిక్కిరిసిన భూపాలపల్లి బస్టాండ్

సుమారు 5వేల మంది మహిళలు ఉచిత ప్రయాణం

నవతెలంగాణ-భూపాలపల్లి

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందుబాటులోకి వచ్చింది. శనివారం మధ్యాహ్నం అసెంబ్లీ ప్రాంగణంలో సీఎం రేవంత్ రెడ్డి ఈపథకాన్ని ప్రారంభించారు. మహాలక్ష్మి పేరిట ప్రారంభించిన ఈ పథకం ద్వారా మహిళలు, విద్యార్థులేగాక ట్రాన్స్‌జెండర్లకు టికెట్ రాయితీ వర్తించనుంది.జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఉన్న ఆర్టీసీ డిపోలో 76 ఆర్టీసీ బస్సులు ఉండగా ఇందులో 10 సూపర్ లగ్జరీలు, 40 ఎక్స్ప్రెస్, 26 పల్లె వెలుగు బస్సులు వినియోగంలో ఉన్నాయి. భూపాలపల్లి డిపో ఆర్టీసీ డిపో నుండి పరకాల, హనుమకొండ, హైదరాబాద్, తోపాటు కాటారం, మంథని, గోదావరిఖని, మంచిర్యాల, బెల్లంపల్లి తోపాటు కాటారం, మీదుగా కాలేశ్వరం శిరోంచ వరకు నడుస్తున్నాయి. అయితే శనివారం ఉదయం 4 గంటల నుండి సాయంత్రం వరకు 76 బస్సులు నడవగా మధ్యాహ్నం 1 గంట నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ప్రయాణంతో మహిళలు అధిక సంఖ్యలో ఉత్సాహంగా ప్రయాణించారు. శనివారం ఉదయం నుండి మొత్తం 6వేల మంది మహిళలు ప్రయాణించారు. ఇందులో ఉదయం 4 గంటల మధ్యాహ్నం ఒంటిగంటలోపు సుమారు 1000 మంది మహిళలు టికెట్ తీసుకొని ప్రయాణించగా ఒంటి గంట తర్వాత సుమారు 5వేల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించినట్లు ఆర్టిసి అధికారులు వెల్లడించారు.

మహిళల ఉచిత ప్రయాణానికి ప్రత్యేక ఏర్పాట్లు

డిపో మేనేజర్ లక్ష్మీనారాయణ



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళల ఉచిత ప్రయాణానికి ప్రత్యేక ఏర్పాటు చేశాం. మొదటిరోజు డిపో పరిధిలో 15వేల మంది ప్రయాణించగా ఇందులో 6000 మంది మహిళలు ప్రయాణించారు ఇందులో 5000 మంది ఉచిత ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకున్నారు. మహిళల సౌకర్యార్థం వారికి కేటాయించిన సీట్లలోనే ప్రయాణం చేసే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశాం .

సంతోషంగా ఉంది..

రడపాక బొందమ్మ,ప్రయాణికురాలు, భూపాలపల్లి



నాకు 80 సంవత్సరాలు కళ్ళు కనబడకపోవడంతో చికిత్స నిమిత్తం భూపాలపల్లి నుండి హనుమకొండ ఆసుపత్రికి వెళ్లాను చికిత్స అనంతరం తిరిగి భూపాలపల్లికి ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణించాను. టికెట్ తీసుకోకపోవడంతో నిరుపేద కుటుంబానికి చెందిన నాకు బస్సు చార్జి రూ.100 మిగిలింది.

ఉచిత ప్రయాణం బాగుంది...

బావది పద్మ, ప్రయాణికురాలు, శాంతినగర్



ఉచిత ప్రయాణం బాగుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ ప్రయాణంతో మహిళలకు కొంతమేర ఊరట లభించింది. హనుమకొండ నుండి భూపాలపల్లి వరకు ఉచితంగా ప్రయాణించాను. దీంతో నాకు ఈరోజు 100 రూపాయలు మిగిలాయి.

మహిళలకు ఉపయోగపడే పథకం...

అవనకర్తి లలిత, ప్రయాణికురాలు, నందిగామ



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళల కు ఉచిత ప్రయాణం చాలా ఉపయోగపడుతుంది. మణుగూరు నుండి భూపాలపల్లి వరకు బస్సు టికెట్ తీసుకున్నాను. ఒంటి గంట తర్వాత భూపాలపల్లి బస్టాండ్ నుండి బోర్ల గూడెం వెళ్లే బస్సులో స్వగ్రామం నందిగామకు ఉచితంగా ప్రయాణిస్తున్నాను. తిరుగు ప్రయాణంలో పూర్తిగా ఉచితంగా ప్రయాణిస్తాను. ఏదిఏమైనా ఉచిత ప్రయాణం ఉత్సాహంగా అనిపిస్తుంది.

తెలంగాణ ఉద్యమకారులను కాంగ్రెస్ పార్టీ ఆదుకోవాలి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



20 సంవత్సరాల పాటు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తెలంగాణ ఉద్యమంలో రాత్రింబవళ్ల కష్టపడుతూ, త్యాగాలతో ఉద్యమాలు చేసిన తెలంగాణ ఉద్యమ కారులను కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలను అమలు చేస్తూ తెలంగాణ ఉద్యమ కారులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జయ శంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ల్యాధండ్ల గట్టయ్య యాదవ్, ఉపా ధ్యక్షుడు బోయిని రాజన్న యాదవ్‌లు కోరారు. శనివారం కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు సోనియాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని జయశంకర్ సెంటర్‌లో గల జయశంకర్ విగ్రహానికి, అంబేద్కర్ సెంటర్‌లో గల అం బేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి తెలంగాణ ఉద్యమకారులు నివాళులర్పించారు. అనంతరం సోనియాగాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా అంబేద్కర్ సెంటర్ లో గట్టయ్య యాదవ్, రాజన్న యాదవ్‌లులు మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావం తర్వాత తెలంగాణ ఉద్యమకారులను గత ప్రభుత్వాలు పూర్తిగా విస్మరించాయన్నారు. ఈ క్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు సీమ శ్రీనివాస్ పిలుపుమేరకు రాష్ట్రంలోని ఉద్యమకారులమంతా కాంగ్రెస్ ప్రభుత్వానికి పూర్తి మద్దతు ఇచ్చామన్నారు. తమ మద్దతును గుర్తించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తెలంగాణ ఉద్యమకారులకు జిల్లా కేంద్రంలో ప్రతి ఉద్యమ కారులకు 250 గజాల ఇంటి స్థలం, గవర్నమెంట్ లో ఒక ఉద్యోగం మృతి చెందిన ఉద్యమకారుల కుటుంబానికి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగంతో పాటు రూ.25000 ఆర్థిక సాయం అందజేస్తామన్నారు. అదేవిధంగా ప్రత్యేక ఉద్యమకారుల గుర్తింపు కార్డు, హెల్త్ కార్డులు, పెన్షన్ కార్డులను కూడా అందజేస్తామన్నారు. నేడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసి మా ఉద్యమకారుల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం నాయకులు పోలోజు సత్యనారాయణ, ప్రభాకర్, బడితల స్వామి, యశోద, సరస్వతి, సారయ్య, రాజిరెడ్డి, శంకర్, సభావత్ నాగరాజు, ఓదెలు, లక్ష్మణ్, లచయ్య సుదర్శన్, తదితరులు, పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన జడ్పీటీసీ

నవతెలంగాణ-చిట్యాల



మండలంలోని వివిధ కారణాల వల్ల మరణించిన మృతుల కుటుంబ సభ్యులను జెడ్పీటీసీ గొర్రె సాగం శనివారం పరామర్శించి వారి చిత్రపటాలకు పూల మాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా జడల్ పేట గ్రామ మాజీ సర్పంచ్ బొట్ల మొగిలి, ఓడితల గ్రామానికీ చెందిన నన్నూట పెద్ద శంకరయ్య, బీష్మినగర్ గ్రామానికీ చెందిన బండారి రవీందర్, సి ఆర్ పల్లి గ్రామానికీ చెందిన గుడేపు చిన్న తిరుపతి లు మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట అయా గ్రామాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

వనదేవతలను దర్శించుకున్న రెడ్డి సంక్షేమ సంఘం భువనగిరి జిల్లా అధ్యక్షులు రామిడి రామ్ రెడ్డి

నవతెలంగాణ-తాడ్వాయి



మేడారంలోని వనదేవతలను యాదాద్రి భువనగిరి జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు, మార్కెట్ కమిటీ అధ్యక్షులు మామిడి రామ్ రెడ్డి శనివారం బంధుమిత్రులు కుటుంబస పరివారంతో వనదేవతలను దర్శించుకున్నారు. సమ్మక్క- సారలమ్మ వనదేవతలకు ఇష్టమైన పసుపు కుంకుమ చీర సమర్పించి ప్రత్యేక మొక్కులు చెల్లించారు. డోలు వాయిద్యాలతో వనదేవతలను దర్శించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన కోసం ఓట్లు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఆయన వెంట తాడువాయి రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు గంట సాయిరెడ్డి, పూజారులు సిద్ధబోయిన స్వామి, కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు ఉన్నారు. ఎండోమెంట్ అధికారులు శాలువాలు కప్పి, వనదేవతల ప్రసాదం అందించి ఘనంగా సన్మానించారు.



మహిళలకు ఉచిత బస్ ప్రయాణం ప్రారంభం ప్రజల్లో హర్షం..

నవతెలంగాణ-ములుగు

సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం రూ.పదిలక్షలు పెంపు, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించడం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు ఎండి. చాంద్ పాషా ఆధ్వర్యంలో శనివారం ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ విచ్చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీ పథకాలపై మొదటి సంతకం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతూ అలాగే నేడు తెలంగాణ తల్లి సోనియా గాంధీ జన్మదినోత్సవం సందర్భంగా రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా ఉచిత వైద్యం కోసం 10 లక్షల కేటాయింపును, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం ప్రారంభిస్తూ కాంగ్రెస్ పార్టీ తక్షణమే చేపట్టడం హర్షణీయమన్నారు. కాంగ్రెస్ ఈకార్యక్రమంలో టీపీసీసి సభ్యులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లాది రాంరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవియాదవ్, మత్స్యశాఖ జిల్లా అధ్యక్షులు కంబాల రవి, ఎంపీటీసీ మావూరపు తిరుపతి రెడ్డి, కాసిందేవిపేట సర్పంచ్ ఎండి.అహ్మద్ పాషా, ములుగు ఎస్సి సెల్ మండల అధ్యక్షులు మట్టేవాడ తిరుపతి, చింతనిప్పుల భిక్షపతి, ఓరుగంటి అనిల్ తదితర నాయకులు పాల్గొన్నారు.

మహిళలకు వరం మహాలక్ష్మి పథకం

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ

తెలంగాణ ప్రభుత్వం మహిళలకు ప్రకటించిన మహాలక్ష్మి పథకం వరంగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా మహాలక్ష్మి పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారం లాంఛనంగా ప్రారంభించడంతో ఆయా గ్రామాలకు వెళ్లాల్సిన మహిళలు బ్యాగులు సర్దుకుని సంతోషంగా బస్టాండ్‌కి వెళ్తున్నారు. ప్రతి బస్సులో కూడా మహిళల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. ఏదైనా పనిమీద పురుషులు ఊరికి వెళ్లాల్సి వస్తే మహిళలని రెడీ చేసి పంపిస్తున్నట్లు కనబడుతుంది. మహాలక్ష్మి పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకుంటున్నారు.

కోటగుళ్లలో సీఐదంపతుల పూజలు

నవతెలంగాణ-గణపురం



కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో కార్తీకమాస ఉత్సవాల్లో భాగంగా శనివారం వరంగల్ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ దొమ్మాటి నరేష్ కుమార్‌గౌడ్-లక్ష్మీ దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ ప్రాంగణంలోని గోశాల గోమాతలకు పండ్లను అందజేశారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు ముసునూరు నరేష్ వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని మంత్రికి వినతి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండలంలోని చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేయాలని మందరగిరి చెరువు మాజీ చైర్మన్ విన్నపరెడ్డి చిన్నన్న ఆర్థిక మంత్రి డి.శ్రీధర్‌బాబును కోరారు. మంథని ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయినందుకు హర్ష వ్యక్తం చేస్తూ ఈప్రాంత ప్రజలకు,రైతులకు చిన్న కాళేశ్వరం పూర్తిచేస్తే రైతులంతా మీకు రుణపడి ఉంటారని అదేవిధంగా ఐదు మండలాలకు తాగునీరు, సాగునీరు అందించడంవలన మీకు రుణపడి ఉంటారని రాష్ట్రంలోమంచి పేరున్న మంత్రిగా ఈప్రాంతాల నుండి ఉన్నందుకు ఈ ప్రాంత రైతులు ఎంతో ఆనంద పడుతున్నారన్నారు.

కాళేశ్వర ముక్తీశ్వర దేవస్థానానికి రూ.లక్ష 50 వేల ఆదాయం : ఈఓ మహేష్

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపురం మండలంలోని శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసం సందర్భంగా శనివారం సుమారుగా 10,000 మంది భక్తులు వచ్చి స్వామివారి దర్శనం, అభిషేకాలు కుంకుమార్చనలు కాలసర్పదోష పూజలు నవగ్రహ పూజలలో భక్తులు పాల్గొన్నారు అన్ని రకాల పూజ కార్యక్రమాల ద్వారా రూ.లక్ష 50 వేలు ఆదాయం సమకూరినట్లు దేవస్థానం ఈవో మహేష్ తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

కూచిపూడి నృత్య తరగతులు ప్రారంభం

నవతెలంగాణ-ములుగు



నత్యం చిన్నారుల్లో సజనాత్మకత పెంపొందించడంతోపాటు పెద్దలపట్ల గౌరవం, నడవడిక నేర్పుతోందని ప్రముఖ కూచిపూడి నాట్యాచార్యులు గుడుంబా మధుబాబు అన్నారు. శనివారం ములుగులోని అరవింద ఉన్నత పాఠశాలలో 10మంది చిన్నారులకు కూచిపూడి నృత్యం, లలిత సంగీత తరగతులను నటరాజ స్వామి పూజా కార్యక్రమాల అనంతరం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మధు బాబు మాట్లాడుతూ హన్మకొండలో 30 ఏళ్లుగా కూచిపూడి నత్యాన్ని చిన్నారులకు బోధిస్తున్నానని, తమ వద్ద శిక్షణ కోసం వచ్చిన విద్యార్థుల్లో శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం ఎంతో ఉన్నతి కనిపిస్తుందని పేర్కొన్నారు. భారతీయ పూర్వ కళలు, సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అరవింద పాఠశాలల హెడ్మాస్టర్ సతీష్ అక్కల, పోడిశెట్టి దిలీప్, దేవేందర్ గుప్తా, చిన్నారుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల డిమాండ్లను అమలు చేయాలి

నవతెలంగాణ-మంగపేట



ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారుల డిమాండ్లను కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వమైనా అమలు చెయాలని తెలంగాణ ఉద్యమకారుల మండల శాఖ అధ్యక్షుడు గాదె శ్రీనివాస్ చారి కోరారు. శుక్రవారం మండలంలోని తిమ్మంపేట గ్రామంలో తెలంగాణ ఉద్యమకారుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై శ్రీనివాస్ చారి మాట్లాడారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే ఉద్యమకారులపై ఉన్న కేసులను ఎత్తి వేయడం హర్షించదగ్గ విషయమన్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చి ఉద్యమకారుల ఆత్మ గౌరవాన్ని కాపాడాలని కోరారు. ఈకార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల సంఘం నాయకులు కుంట ఏడుకొండలు, వాసుదేవమూర్తి, చీకుర్తి సుధాకర్, కాటూరి సుగుణ, రాజయ్య యాదవ్, గుడిసేవ నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సీతక్కను కలిసిన ఆదివాసీ నాయకులు

తొండ్యాల లక్ష్మిపురంను గ్రామ పంచాయతీ చేయాలని వినతి

నవతెలంగాణ-మంగపేట



ఆదివాసి హక్కుల పోరాట సమితి, తుడుం దెబ్బ నాయకులు కబ్బాక శ్రావణ్ కుమార్, వట్టం ఉపేందర్‌లు శనివారం హైదరబాద్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కను మర్యాద పూర్వకంగా కలసి ఆమెకు శుభాకాంక్షలు తెలిపినట్లు తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యాయుడు కబ్బాక శ్రావణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈసంధర్భంగా వారు సీతక్కతో మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కావడానికి అన్ని అర్హతలు ఉండి రాజకీయ కారణాలతో గ్రామ పంచాయతీ కాలేకపోయిన తొండ్యాల లక్ష్మీపురం గ్రామాన్ని గ్రామ పంచాయతీగా ప్రకటించాలని కోరారు. గ్రామ పంచాయతీకి తొమ్మిది కిలో మీటర్ల దూరంలో ఉన్నందున పరిపాలన వ్యవస్థ పూర్తిగా మందగించిందని, గ్రామానికి నిధులు కూడా మంజూరీ కావడం లేదని, కొద్ది పాటు నిధులు మంజూరు అయితే పంచాయతీ ఉన్న గ్రామంలోనే ఖర్చు చేస్తున్నారని, అంతర్గత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ అధ్వాన్నంగా ఉందని తెలిపి గ్రామ పంచాయతీ ఏర్పాటు చేసి గ్రామాన్ని అభివృద్ధి చేయాలని కోరుతూ సీతక్కకు వినతి పత్రం అందజేసినట్లు తెలిపాడు. మండలంలోని రాజుపేట గ్రామాన్ని నూతన మండలంగా ప్రకటించాలని కూడా వినతి పత్రం అందించినట్లు ఈసందర్భంగా శ్రావణ్ తెలిపారు. ఈ రెండు సమస్యలు విన్న సీతక్క సానుకూలం గా స్పందించి వాటి ఏర్పాటుకు కృషి చేస్తానని తెలియజేసినట్లు శ్రావణ్ కుమార్ తెలిపాడు. ఈకార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్, జాతీయ కన్వీనర్ రమణల లక్ష్మయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర్క యాదగిరి, గంట సత్యం, ఎఎస్ యూ రాష్ట్ర అధికార ప్రతినిధి చందా మహేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాప అశోక్, తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు చింత కృష్ణ, మల్లెల రాము, గొంది నాగేశ్వం రావు, జిల్లా నాయకులు సిద్దబోయిన సర్వేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



మల్హర్ రావు:

తెలంగాణ రాష్ట్రమంత్రి, జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య ఆధ్వర్యంలో శనివారం మండలంలోని తాడిచెర్ల, రుద్రారం, కొయ్యూర్ గ్రామాల్లో జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియాగాంధీ 77వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు.. తెలంగాణ రాష్ట్రాన్ని సాకారం చేసిన సోనియా గాంధీకి రుణపడి ఉంటామన్నారు .ప్రజాసంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గణపురం:

తెలంగాణ రాష్ట్ర కలని సాకారం చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రధాత, కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను టౌన్ అధ్యక్షులు ఓరుగంటి కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్ హాజరై కేక్ కట్ చేసి టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు, గణపురం మండల పరిధిలోని అన్ని గ్రామాల అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాలు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

చిట్యాల:

సోనియా గాంధీ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మూల శంకర్ గౌడ్ దొడ్డి కిష్టయ్య, చిలుకల రాజ కోముదులు పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు, అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో తడక కుమార్ ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, మాజీ పిఎస్ వైస్ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు మెరుగు లక్ష్మి, జిల్లా ఎస్సీ డిపార్టుమెంట్ కన్వీనర్ జిల్లా వికలాంగుల చైర్మన్ కొడారి సారయ్య ఎంపీటీసీ అనిల్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అల్ల కొండ కుమార్, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్ల:

మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వమని ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన 6 గ్యారంటీలలో రెండు గ్యారెంటీ లైన మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం 10 లక్షలకు పెంచి ఇచ్చిన మాటను కాంగ్రెస్ ప్రభుత్వం నిలుపుకుందన్నారు. ఈకార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వైనాల రవీందర్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రమేష్, టౌన్ అధ్యక్షుడు కొలుగూరి అనిల్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు దాసారపు సదానందం, వంగ నరేష్, తోట గట్టయ్య, మోతే రాజమౌళి, కొయ్యల చిరంజీవి, యశ్వంత్, క్రాంతి, దాసరి కుమారస్వామి, దాసరి సంపత్, మధుకర్, దయాకర్, అల్లం ఓదెలు, రమేష్, భూమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మల్హర్ రావు:

తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం (టీయూఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు మల్హర్‌రావు మండల ఉద్యమ కారుల ఫోరం ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రమైన తాడిచర్ల లో ఏఐసీసీ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో టియూఎఫ్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు యాదండ్ల గట్టయ్య, ఉపాధ్యక్షులు బోయిని రాజయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ, టియూఎఫ్ మండల అధ్యక్షులు ముడితనపెల్లి ప్రభాకర్, మహిళా అధ్యక్షురాలు బండారి యశోద, చొప్పరి రాజు, ఎస్‌కే చాంద్ పాషా, మేడగాని సుదర్శన్, ముద్రవేణి కిష్టయ్య, కోంర్ర సారయ్య, బడితెల వెంకటస్వామి, సభాపత్ నాగరాజు, సంతోషం రాజిరెడ్డి, బండారి శంకరయ్య, మునుగు నగేష్, తోకల గణేష్, ఊట్నూరి రమేష్, గుంటుకు వసంత తదితరులు పాల్గొన్నారు.

రేగొండ:

రేగొండ మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ ఎఐసిసి నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య ఆధ్వర్యంలో జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈసందర్భంగా ఎంపీపీ పున్నం లక్ష్మీ రవి, నరసయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీకి తెలంగాణ రాష్ట్ర ప్రజలు, రాష్ట్రంలో అధికారమిచ్చి ఆమెకు బహుమానంగా అందించినందుకు రాష్ట్ర ప్రజలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సోనియా గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వీరేందర్, గుటోజు కిష్టయ్య, మేకల భిక్షపతి, పట్టెం శంకర్, కోలేపాక సాంబయ్య, పొన్నగంటి బ్రహ్మం, వైనాలా ప్రభాకర్, మల్లారెడ్డి, థామస్, రవికుమార్ తిరుపతి సదయ్య ప్రసంగి, అస్లాం, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లి టౌన్:

ఏఐసీసీ నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఆమె చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చల్లూరి మధు, అజ్మీర జంపన్న, బుర్ర కొమురయ్య, పసునూటి రాజేందర్, పిప్పాల రాజేందర్, చల్లూరి సమ్మయ్య, అంబాల శ్రీను, క్యాతరాజు సాంబమూర్తి, గౌరవ కౌన్సిలర్లు దాట్ల శ్రీను, ముంజల రవీందర్, చల్ల రేణుక, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోనాకంటి శ్రీను, కంచర్ల సధానందం, వెంకీ యాదవ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహదేవ్‌పూర్:

మహదేవపూర్ మండల అధ్యక్షులు అక్బర్ ఖాన్ ఆధ్వర్యంలో మన తెలంగాణ తల్లి సోనియా గాంధీ గపాలాభిషేకం చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి విలాస్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ కోట రాజబాబు, ఎంపీపీ రాణి బాయ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కట్కం అశోక్, మైనారిటీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అస్రార్ ఖురేషి, మైనారిటీ అధ్యక్షులు ఎజాస్, ప్రచార కమిటీ చైర్మన్ నాగరాజు ప్రధాన కార్యదర్శి ఇర్షద్, సలావుద్దీన్, టౌన్ ప్రెసిడెంట్ నయీం, మండల ప్రధాన కార్యదర్శి రాఘవేంద్రం, చేకూర్తి శంకర్, యూత్ నాయకులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

మహాముత్తారం:

సోనియా గాంధీ జన్మదిన వేడుకలను శనివారం మహాముత్తారం మండల కేంద్రములో కాంగ్రెస్ పార్టీ ఆఫీసు ఆవరణలో నాయకులు ఘనంగా జరుపుకున్నారు. శనివారం ఏఐసీసీ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు, తెలంగాణ ఇచ్చిన తల్లి శ్రీమతి సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పక్కల సడవలి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపా ధ్యక్షులు గంటా దేవేందర్ రెడ్డి, జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ జయశంకర్ జిల్లా లింగమల్ల శారద దుర్గయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ వంశి రాజ్, మహిళా మండల అధ్యక్షురాలు జాడి కీర్తి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు గడ్డం రాజబాబు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ ముక్కెర రాజమల్లు, గౌడ్, కో ఆప్షన్ మెంబర్ నజీర్ ఖాన్, మండల ప్రధాన కార్యదర్శి మేకల మల్లయ్య, కొర్లకుంట మాజీ సర్పంచ్ రామ్ నారాయణగౌడ్, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు, జాడి రాజయ్య రైతు కమిటీ మండల అధ్యక్షుడు గుంపుల రామయ్య, మహా ముత్తారం ఉపసర్పంచ్ వేముల మధుకర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు, లింగమల్ల రాజయ్య, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కొండ గొర్ల అశోక్, గాదె రవీందర్, మహా ముత్తారం టౌన్ యూత్ అధ్యక్షుడు తాళ్లపల్లి సుధాకర్, పోలారం సర్పంచ్ వేల్పుల సరిత తిరుపతి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-తాడ్వాయి



తెలంగాణ ఇచ్చిన దేవత, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ 77వ జన్మదిన వేడుకలను శనివారం కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయంలో మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ఆధ్వర్యంలో, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సకారం చేసిన సోనియాగాంధీకి రుణపడి ఉంటామని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు, కామారం సర్పంచ్ రేగ కళ్యాణి, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పోలిబోయిన సృజన, కాంగ్రెస్ పార్టీ మండల గౌరవ అధ్యక్షులు జాలపు అనంత రెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పాక సాంబయ్య, డైరెక్టర్ రంగరబోయిన జగన్, యానాలసిద్ది రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పీరీల వెంకన్న, ఎస్సీ సెల్ నాయకులు వావిలాల రాంబాబు, నాయకులు జంగా వెంకటరామిరెడ్డి, పాక రాజేందర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు



ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-గోవిందరావుపేట

తెలంగాణ రాష్ట్రాన్ని తెలంగాణ ప్రజలకు అందించిన మహాతల్లి సోనియాగాంధీ అని ములుగు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడాకుల అశోక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో బస్టాండ్ చౌరస్తాలో ఇందిరా గాంధీ విగ్రహం ముందు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ పది సంవత్సరాల తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం అందరము హర్షించదగ్గ విషయమమన్నారు. అనంతరం పుట్టినరోజు సందర్భంగా భారీ కేకును కట్ చేసి అశోక్ కార్యకర్తలకు పంచారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ, అనుబంధ సంఘాల అధ్యక్షులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, మహిళా నాయకురాళ్లు ,సీనియర్ నాయకులు, అన్ని గ్రామాల నాయకులు, జడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్ లు, యూత్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ములుగు:

తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించి అభివృద్ధి పథంలో నడిపించనున్న అభివృద్ధి ప్రదాత సోనియా గాంధీ అని కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద శనివారం సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బానోతు రవిచందర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవి యాదవ్, మండల అధ్యక్షుడు చాంద్ పాషా, ములుగు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతనిపుల భిక్షపతి, ఎంపీటీసీ మావురపు తిరుపతిరెడ్డి, షకీల్ పాషా, కాసిం దేవి పేట సర్పంచ్ అహ్మద్ పాషా, నాయకులు పల్లె జయపాల్ రెడ్డి, నేటి శ్యామ్, గందే శ్రీను, వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెళ్ళ భరత్, అశోక్ ఇమ్మడి రాజు, పొదాల ఓం ప్రకాష్, బొంతల వేణు తదితరులు పాల్గొన్నారు

. మంగపేట:

యూపీఏ మాజీ చైర్మన్ ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ 77వ జన్మదిన వేడుకలను మండల వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మైల జయరాంరెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంకు పెద్ద ఎత్తున చేరుకున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సోనియా గాంధీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడెల నరేశ్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, అయ్యోరి యానయ్య, చాద మల్లయ్య, హిదాయతుల్లా, ముత్తినేని ఆదినారాయణ, సయ్యద్ హుస్సేన్, చాద శేఖర్, మహబూబ్ ఖాన్, కర్రి నాగేంద్ర బాబు, పునేం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఎమ్మార్పీఎస్ ఆర్థికసాయం

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పస్రా గ్రామ ఎస్సీ కాలనీలో గత నెల 30న అనారోగ్యంతో మృతి చెందిన అంబాల బాబు కుటుంబానికి శనివారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జిల్లా నాయకులు మడిపల్లి శ్యాంబాబు ఆర్థిక సహాయాన్ని అందించి ఓదార్చారు. ఈ సందర్భంగా శ్యాంబాబు మాట్లాడుతూ అంబాల బాబు అకాల మరణాన్ని దండోరా మాదిగ జాతి పక్షాన చింతిస్తున్నామన్నారు. అట్టడుగు బలహీనవర్గాలుగా జీవిస్తున్నటువంటి మాదిగ, ఉపకులాల కు తోడుగా నిత్యం ప్రజలలో ఉంటూ సామాజిక బాధ్యతగా గుర్తించి మాదిగ జాతిలో ఎవరికి ఎలాంటి కష్టం ఎదురైనా ఎలాంటి ఆపద వచ్చిన ముందు మాదిగ దండోరా మాత్రమే ఉంటుందని దండోరా నాయకుల శ్రామికులుగా, ఆసరాగా సమాజానికి మారుతారని గుర్తు చేస్తూన్ననానిన్నారు. అంబాలా బాబు కి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ దిశ దిన కర్మకు కుటుంబానికి చేయూతగా 50కేజీల బియ్యం అందజేశారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల గ్రామ సీనియర్ నాయకులు తిక్క దుర్గారావు, పసుల భద్రయ్య, సుంచు యాకోబు, మునిగాల సాంబయ్య, వేల్పుల దుర్గ ప్రశాంత్, పురుషోత్తం, తిప్పనపల్లి సురేష్, గడ్డం లడ్డు, అంబల గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాలి: ప్యానెల్ టీం లీడర్ విజయలక్ష్మి

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ



విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాలని ఐటీడీఏ గిరిజన సంక్షేమశాఖ అకాడమిక్ ప్యానెల్ టీం లీడర్ విజయలక్ష్మి అన్నారు. గురువారం మండలంలోని ఆకులవారిఘణపురం ఆశ్రమ పాఠశాలలో ప్యానెల్ టీం సభ్యులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎనిమిది మంది విషయనిపుణులు కలిసి పాఠశాలలోని తరగతి గదులు, వంటశాల, డైనింగ్‌హాల్, మూత్రశాలలు, మరుగుదొడ్లను పరిశీలించారు. ఎక్కడ ఏ సమస్య ఉందని నమోదు చేసుకున్నారు. ఈసందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు వచ్చే పదో తరగతి పరీక్షల్లో నూటికి నూరుశాతం సాధించే విధంగా ఉపాధ్యాయులు బోధన చేయాలన్నారు. నిరంతరం శ్రమించాలన్నారు. విద్యార్థులకు ఏ సబ్జెక్టులో ఏ సమస్య ఉందో తెలుసుకొని వారికి విపులీకరించాలన్నారు. ప్రార్థన గీతలు, ఆట పాటలను వారికి అలవాటు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ప్యానెల్ టీం సభ్యులు రమేష్, మధుకుమార్, అమలారెడ్డి, చంద్రకళ, సంపత్, లక్ష్మి, నాగేశ్వర్‌రావు, వెంకటేష్, పెద్దన్న, ఎస్‌జీటీలు, పాఠశాల హెడ్మాస్టర్ రేవతి, హెచ్‌డబ్ల్యూఓ శ్రీలత పాల్గొన్నారు.

మాజీ సీఎం కేసీఆర్ త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-కన్నాయిగూడెం

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గురువారం రాత్రి ఆయన ఇంట్లో కాలుజారి పడటంతో తుంటి ఎముక విరిగి గాయం అయ్యింది. దీంతో సోమాజిగూడలోని యశోద ఆస్పత్రిలో ఆయన్ను చేర్చారు. ప్రస్తుతం యశోద ఆస్పత్రిలో కేసీఆర్కు చికిత్స అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమార్రి లక్ష్మణ్ బాబు, కన్నాయిగూడెం మండల అధ్యక్షులు సుబ్బుల సమ్మయ్య ఆధ్వర్యంలో శనివారం గుర్రేవుల గ్రామ కమిటీ శ్రీ సీత రామచంద్ర స్వామి దేవాలయంలో మాజీ సీఎం కేసీఆర్ త్వరగా కోలుకోవాలని వారి పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. .ఈ కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి కొంచేర్ల ముత్తయ్య. గ్రామ కమిటీ అధ్యక్షులు వాసంపెల్లి రాంబాబు ,గుర్రేవుల గ్రామ సర్పంచ్ పూజారి లలిత శ్రీనివాస్, పూజారి కిషోర్ స్వామి, మఠం వెంకటేష్, పొడెం శోభన్, పాలకుర్తి వెంకటేశ్వర్లు, శ్రీరాముల వెంకన్న , పాపక శ్రీనివాస్, తోంగలి సుమన్. రామారావు, కావేరి నరసింగరావు, రాజేష్, వాసంపెల్లి లక్ష్మీనారాయణ, సురేష్. నాయకులు పాల్గొన్నారు.

ఉచిత బస్సు ప్రయాణం కోసం ఇబ్బంది పడొద్దు



నవతెలంగాణ-హసన్‌పర్తి

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణం కోసం ఇబ్బంది పడొద్దని క్యూలైన్ పాటించి ఆర్టీసీ సిబ్బందికి సహకరిం చాలని ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి పిలుపునిచ్చారు. గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం హసన్‌పర్తి బస్టాండులో ఉచిత బస్సు ప్రయాణం కోసం ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మహిళలనుద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం మొదటి సారిగా అమలు చేస్తున్న మహాలక్ష్మీ పథకం కింద మహిళల ఉచిత బస్సు ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కందాల అశోక్‌కుమార్, మహిళా హెడ్‌కానిస్టేబుల్ సుజాత, గీత, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్సార్‌లో ఘనంగా ప్రాజెక్ట్ ఎక్స్‌పో-23



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని అనంతసాగర్ ఎస్సార్ విశ్వవిద్యాలయంలో శనివారం నిర్వహించిన ప్రాజెక్ట్ ఎక్స్‌పో-23 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు సమూహంగా ప్రాజెక్టులని ప్రదర్శించి ప్రతిభకనబర్చారు. ముఖ్య అతిథిగా మస్ట్ రిసెర్చ్ ఫౌండర్ సీఈఓ జయ్‌ముస్తఫీ హాజరై విద్యా ర్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులను క్షుణ్ణంగా పరిశీలించి అభినందించారు. విద్యార్థి విభాగ డీన్ డాక్టర్ సయ్యద్ ముస్తాక్‌అహ్మద్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల వినూత్నమైనా ఆలోచనలకి నాంది అవుతా యన్నారు. ఎస్సార్ యాజమాన్యం విద్యార్థుల విద్యాభివద్ధి కోసం ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్స హిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ అర్చన రెడ్డి, అధ్యాపకుల విభాగ డీన్ డాక్టర్ వి.మహేష్, ప్రోగ్రాం సమన్వయ కర్త సలాఉద్దీన్, వివిధ విభాగధిపతులు పాల్గొన్నారు.

రాజ్యాంగానికి లోబడి పాలన కొనసాగిస్తా

- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు



నవతెలంగాణ-వర్ధన్నపేట

రాజ్యాంగానికి లోబడి నిబద్ధతతో నిస్వార్థంగా ప్రజా సంక్షేమం కోసం పాలన కొనసాగిస్తానని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కార్పస్‌రాజేశ్వరి నాగరాజు అన్నారు. శనివారం తెలంగాణ అసెంబ్లీలో ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం సందర్భంగా ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఓవైసీ సమక్షంలో కేఆర్.నాగరాజు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గ ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ శాసనాలకు లోబడి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సుపరిపాలనను అందిస్తానని అన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సహకారంతో వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమానికి నిరంతరం పాలకునిగా కాకుండా సేవకుడిగా పనిచేస్తానని ఉద్ఘాటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ స్కీములను నిబద్ధతతో అమలు చేసేవిధంగా కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. రాబోయే వందరోజులలో మిగతా పథకాలు సైతం గ్యారెంటీగా అమలు చేస్తామని తెలిపారు.

ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు వరం

నవతెలంగాణ-నెక్కొండ

రాష్ట్రమంతా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కాంగ్రెస్ పార్టీ మహిళలకు అందించిన వరమని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ మహిళల కోసం ఎన్నికల మేనిఫెస్టోలో మహాలక్ష్మీ పథకంలో ఉచిత బస్సు ప్రయాణంను సీఎంరేవంత్‌రెడ్డి ప్రారంభించగా నెక్కొండలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బస్సుల్లోని మహిళలకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు సింగం ప్రశాంత్, ఈదునూరి దిలీప్, కుమారస్వామి, బుల్లాబ్బాయి, విక్కీ, గౌతమ్, ఆరోరి, మనోజ్ పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ



నవతెలంగాణ-హన్మకొండ

లయన్స్ క్లబ్ ఆఫ్ హన్మకొండ ఆధ్వర్యంలో శనివారం హన్మకొండ దీన్‌దయాళ్ నగర్ లోని నిరుపేదలకు దుప్పట్లను అందజేశారు. లయన్స్ క్లబ్ సభ్యులు పి.చైతన్య రెడ్డి-దేవి దంపతు లు వివాహ వార్షికోత్సవం సందర్భంగా దుప్పట్లు అందజేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ హన్మకొండ అధ్యక్షులు లయన్ సయ్యద్ సర్ఫరాజుద్దీన్,క్లబ్ సభ్యులు సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

అత్యాచారం చేసిన వ్యక్తికి జైలు శిక్ష

నవతెలంగాణ-ఎల్కతుర్తి

అత్యాచారనికి పాల్పడిన వ్యక్తి నేరం రుజువైనందున 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష రూ.10వేలు జరిమానా విధిస్తూ మొదటి అదనపు జిల్లా సెషన్స్ జడ్జి బి.అపర్ణ దేవి శుక్రవారం తీర్పు వెల్లడించారు. నేరానికి పాల్పడినందుకు బాధితురాలికి రూ.4 లక్షల నష్టపరిహారం చెల్లించాలని న్యాయమూర్తి నిందితుడిని ఆదేశించారు. వివరాల్లోకెళితే హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని ఓ గ్రామానికి చెందిన నిందితుడికి భార్య ఒక కూతురు ఒక కొడుకు ఉన్నారు. ఇంట్లో ఎవరు లేని సమయంలో లైంగికదాడికి పాల్పడగా ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్లో తల్లి ఫిర్యాదు చేయగా నిందితునిపై పోలీసులు కేసు నమోదు చేసి కోర్టులో చాట్ షీట్ దాఖలు చేశారు. కేసు విచారణలో నేరం రుజువు కావడంతో నిందితునికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, రూ. 10వేల జరిమానా విధించడంతోపాటు బాధితురాలికి రూ.4 లక్షల నష్టపరిహారం చెల్లించాలి అని న్యాయమూర్తి తీర్పు వెలువరించారు. కేసును పర్యవేక్షిస్తూ నిందితునికి శిక్ష పడేలా చేయడంలో ఎల్కతుర్తి సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ రాజకుమార్, కోర్ట్ కానిస్టేబుల్ రవి లు పాల్గొన్నారు.

కిట్స్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

- 28 మందికి గ్రాడ్యుయేట్స్‌కు బంగారు పతకాలు
- అమర్‌నాథ్ చేతుల మీదుగా పట్టాల పంపిణీ





నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని ఎర్రగట్టుగుట్ట కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల క్యాంపస్ ఆవరణలో శనివారం 6వ అటానమస్ బ్యాచ్‌ల 39వ, 40వ (2022, 2023 విద్యా సంవత్సరం బిటెక్ బ్యాచ్) యాన్యువల్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 28 మంది విద్యార్థులకు బంగారు పతకాలను, అకాడమిక్ మెరిట్ అవార్డులు, డిగ్రీలు, బిటెక్, ఎంటెక్, ఎంబీఏ గ్రాండ్స్ అందజేశారు. స్వయం ప్రతిపత్తి 2018-2022, 2019-2023 సంవత్సర బ్యాచ్ విద్యార్థుల 39వ, 40వ వార్షిక గ్రాడ్యుయేషన్ డే వేడుకలను పురస్కరించుకొని ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అశోక్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్‌ఐటీ మైండ్ ట్రీ కంపెనీ గ్లోబల్ హెడ్ ఎంటర్ ప్రైజెస్ క్లౌడ్ యాప్స్ సేల్స్ ఫోర్స్ వైస్‌ప్రెసిడెంట్ జూలూరి అమర్‌నాథ్, గౌరవ అతిథిగా వరంగల్ కేయూ పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ మల్లారెడ్డి జ్యోతి ప్రజ్వళన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా వరంగల్ గవర్నింగ్ బాడీ చైర్మన్, కెప్టెన్ వి.లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ కిట్స్ వరంగల్ క్యాంపస్‌లోని షే ఫీల్డ్స్‌లో విద్యార్థుల విజయాలు, అద్భుతమైన రికార్డుల ప్రశంసలు అభినందనీయమన్నారు.

ముఖ్య అతిథి జూలూరి అమ ర్‌నాథ్ మాట్లాడుతూ విద్యార్థులు విజయం సాధించడానికి విశ్వాసం, నమ్మకం, నిబద్ధత, కమ్యూనికేషన్, నిరంతర అభ్యాసనంతో కూడిన ఐదు 'సి' సూత్రాన్ని అనుసరిస్తారని తెలిపారు. మీరు ఎంచుకున్న వృత్తిలో శ్రేష్ఠతను లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. కేయూ పరీక్షల నియంత్రణాధికారి, ప్రొఫెసర్ పి. మల్లారెడ్డి మా ట్లాడుతూ యువ గ్రాడ్యుయేట్‌ల విచారణ మీ భవిష్యత్ ప్రయత్నాలకు నైపుణ్యాలను పెంపొందించడా నికి దారి తీస్తుందని తెలిపారు. మేనేజ్‌మెంట్ విద్యార్థుల పురోగతికి, ముఖ్యంగా క్యాంపస్ ప్లేస్‌మెంట్‌ల కోసం పాఠ్యాంశాలు, మూల్యాంకన పథకం ముఖ్యమన్నారు. రాష్ట్ర స్థాయిలో వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్కరించడంలో అద్భుతమైన విజయాలతో ఇన్నోవేషన్ ఇంక్యుబేషన్ రీసెర్చ్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మెథడాలజీతో నిట్‌లు, ట్రిపుల్‌ఐటీలు మొదలైన సంస్థలు పరిశోధనలను ప్రోత్సహిస్తున్నందుకు కిట్స్ వరంగల్ సేవలు అభినందనీయమన్నారు. ఇంజనీర్లు వాస్తవప్రపంచ సమస్యలపై పని చేయాలి కానీ గ్రామీణ, పట్టణ డిమాండ్ల మధ్య అసమానతలను దష్టిలో ఉంచుకుని డబ్బు కోసం పని చేయకూడదని యువ ఇంజనీర్లకు సూచించారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి మాట్లాడుతూ ఇటీవల నాలుగు ఎంటెక్ ప్రోగ్రాంలు మొదటసారిగా నేషనల్ బోర్డు ఆఫ్ అక్రిడిటయేషన్ (ఎన్‌బీఏ) ద్వారా మూడు సంవత్సరాల కాలానికి గుర్తింపు పొందాయని తెలిపారు. ఈ విద్యాసంవత్సరానికి సంబంధించి వివిధ ఇంజినీరింగ్ విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 28 మందికి బంగారు పతకాలు అందజేశామన్నారు. ఎన్‌బీఏ న్యూఢిల్లీచే గుర్తింపు పొందిన టైర్-1 మొత్తం తొమ్మిది విభాగాలకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, అధిక అర్హత కలిగిన ఫ్యాకల్టీని అందించడం ద్వారా విద్యార్థులను సాంకేతికంగా ఉన్నతంగా, నైతిక బలంగా చేస్తున్నామని పేర్కొన్నారు. కిట్స్ వరంగల్ బహుళజాతి కంపెనీలతో ప్రభుత్వ పరిశోధనా కేంద్రాలతో మొత్తం 31 ఎంఓయూలను కలిగి ఉందన్నారు. ఇన్‌స్టిట్యూ ట్ గత కొన్ని సంవత్సరాలుగా మంచి ప్లేస్‌మెంట్ సీజన్‌లను బహుళజాతి కంపెనీలలో 2021-22లో 95శాతం, 2022-23లో 82 శాతంతో 26,100 మంది పూర్వ విద్యార్థులను కలిగి ప్రపంచవ్యాప్తంగా మంచి స్థానంలో ఉన్నారని తెలిపారు.

పరిశ్రమ, విద్యారంగం, పరిశోధనలలో బాధ్యతాయుతమైన స్థానాలను కలిగి ఉండడం సంతోషంగా ఉందన్నారు. మేనేజ్‌మెంట్ విద్యార్థులు, అధ్యాపకుల ప్రయోజనం కోసం వారి పరిశోధన పని కోసం అందుబాటులో ఉన్న సరికొత్త సాఫ్ట్‌వేర్, చక్కగా అమర్చబడిన ప్రయోగశాలలను అందిస్తోందన్నారు. లైబ్రరీలో రిమోట్ యాక్సెస్ విధానం ద్వార విద్యార్థులు, అధ్యాపకులు సులభ రీతిలో పరిశోధనా పని కోసం ఉపయోగించవచ్చని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కోశాధికారి పి.నారాయణరెడ్డి, కిట్స్ యాజమాన్య కమిటీ సభ్యులు, ఏ.హరీష్, కె.దేవీప్రసాద్, ఏ.సత్యనారాయణరాజు, కిట్స్ వరంగల్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.కోమల్‌రెడ్డి, పరీక్షల నియంత్రణఅధికారి ప్రొఫెసర్ వి.రాజగోపాల్, అకడమిక్ అఫైర్స్ డీన్, ప్రొఫెసర్ కె.వేణుమాధవ్, అదనపు పరీక్షల నియంత్రణఅధికారి, డాక్టర్ బి.కిరణ్‌కుమార్, డాక్టర్ ఎ.సుచిత్ రెడ్డి, డాక్టర్ వి.రాజయ్య, యూజీ కోర్సుల ఇన్‌చార్జి ఫ్యాకల్టీ డాక్టర్ పి.ప్రభాకర్‌రావు, ఇన్‌ఛార్జ్ ఫ్యాకల్టీ డాక్టర్ ఆర్.శ్రీకాంత్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.ప్రభాకరాచారి, వివిధ విభాగాల డీన్లు, వివిధ విభాగాల విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మహిళలకు మగవారితో సమాన హక్కులు : డీసీపీ బారీ



నవతెలంగాణ-హసన్‌పర్తి

మహిళలకు మగవారితో సమాన హక్కులు ఉన్నాయని వరంగల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎంఏ.బారీ అన్నారు. మండలంలోని చింతగట్టు క్యాంపు కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో శనివారం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్, మహిళా శిశుసంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో సామాజిక రచయిత్రి అనిశెట్టి రజిత అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బాలికలు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని చిన్న వయస్సు నుండే లక్ష్యం దిశగా ఆలోచనలు చేయాలన్నారు. ఆడపిల్లలు ఎన్నో రంగాలలో ఉన్నతస్థాయిలో ఉన్నారని వారిని దష్టిలో పెట్టుకొని మంచి భవిష్యత్‌ను పొందాలన్నారు. ఆడపిల్లలు వ్యక్తిగత ధైర్యం కలిగి, నైపుణ్యాలను పెంచుకొని ఉన్నతశిఖరాలను చేరుకోవాలన్నారు. విద్య, లక్ష్యం, భవిష్యత్ గురించి మన ఆలోచన, ప్రణాళిక ఉండాలన్నారు. జిల్లా సంక్షేమ అధికారి కె.మధురిమ మాట్లాడుతూ ఆడపిల్లల ప్రాథమిక హక్కులు కల్పించడానికి ఆరోగ్యం, సంక్షేమం, పరిరక్షణ కోసం ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. రిటైర్డ్ లా కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ మహిళలు తమ హక్కులు సాధించుకున్నప్పుడే అభివద్ధి సాధ్యమన్నారు. ప్రొఫెసర్ డాక్టర్ కొమర్రాజు రామలక్ష్మి మాట్లాడుతూ హక్కులు, భాధ్యతలు తెలుసుకొని వివక్ష లేని సమాజాన్ని ఏర్పాటు చేయగలమన్నారు. బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్ ఏ. అనిల్‌చందర్‌రావు మాట్లాడుతూ హక్కులను పరిరక్షణ అందరి భాద్యత అని, హక్కులు భంగం కలిగినప్పుడు వాటిని కాపాడడానికి ఎన్నో వ్యవస్థలు, సంస్థలు పనిచేస్తున్నాయన్నారు. అధ్యక్షులు అనిశెట్టి రజిత మాట్లాడుతూ నవంబర్ 25 మహిళపై హింసా వ్యతిరేక దినం నుండి డిసెంబర్ 10న మానవ హక్కుల దినం వరకు 16 రోజులు చైతన్య కార్యక్రమాలు అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించడం జరుగుతోందన్నారు. స్కూల్స్‌లో, గ్రామాలలో వివిధ కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. సర్వోదయ సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ కవిరాజ్ మాట్లాడుతూ సంస్థ ప్రత్యేకంగా మహిళలకు, ఆడపిల్లల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ స్వప్న, సఖి అడ్మిన్ హైమావతి, హరిత, సంస్థ నుండి ఇందిర, రవీందర్, అక్తర్, శ్రీలత, స్కూల్ టీచర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

నైపుణ్యాల మెరుగుదలతోనే మంచి భవిష్యత్తు

- ఎస్ఆర్‌యూ వీసీ దీపక్ గార్గ్



నవతెలంగాణ-హసన్‌పర్తి

నైపుణ్యాల మెరుగుదలతోనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు అని ఎస్సార్ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ దీపక్‌గార్గ్ అన్నారు. మండలంలోని అనంతసాగర్ ఎస్సార్ విశ్వవిద్యాలయంలో మూడవసారి ప్రథమ సంవత్సరం విద్యార్థులకు, ఉపాధ్యాయులకు నిర్వహించిన హ్యాకథన్ పరీక్షల విజయోత్సవ సభ జరిగింది. ఈ సందర్భంగా ఎస్సార్ వీసీ డాక్టర్ దీపక్‌గార్గ్, సీఎస్సీ విభాగాధిపతి డాక్టర్ శశికళలు జ్యోతి ప్రజ్వళన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ముందుగా దీపక్‌గార్గ్ మాట్లాడుతూ మూడోసారి హ్యాకథన్ పరీక్ష నిర్వహించడం ద్వారా అధ్యాపకులు ఘన విజయం సాధించారన్నారు. ఇది విశ్వవిద్యాలయానికి మణిహారం, ఉద్యోగాలకు సోపానమని అన్నారు. అనంతరం సీఎస్సీ విభాగాధిపతి డాక్టర్ శశికళ మాట్లాడుతూ దాదాపు సంవత్సర కాలం నుండి హ్యాకథన్ తతీయ, ద్వితీయ, ప్రథమ సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. 2023 చివరలో ప్రథమ సంవత్సరం విద్యార్థులు అదే ఉత్సాహంతో విజంభించారని ఇది విశ్వ విద్యాలయం సాధించిన విజయమని తెలిపారు. నిర్విరామంగా 8 గంటల పాటు సాగిన ఈ మూడవ హ్యాకథాన్‌లో దాదాపు 1900 మంది విద్యార్థులు ఉత్తమ ప్రదర్శన కనబరిచారన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ సురేష్, అసిస్టెంట్ ప్రొఫెసర్ విజయ్‌కుమార్‌తో పాటు అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు











నవతెలంగాణ-వరంగల్

వరంగల్ తూర్పు నియోజక వర్గంలో కోఆర్డినేటర్ మొహమ్మద్ అయూబ్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకు న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను తీర్చిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ జన్మ దిన సందర్భంగా నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభు త్వం ప్రజా ప్రభుత్వం శనివారం ప్రారంభించడం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌక ర్యం అదే విధంగా ఆరోగ్యశ్రీ పథకం ఐదు లక్షల నుంచి రూ. 10 లక్షల పెంచడం ద్వారా 6 గ్యారం టీలలో రెండు గ్యారెంటీలను పూర్తిచేయడం కాంగ్రె స్ యొక్క ఘనత అని కొనియాడారు.ఈ రెండు పథకంలు కూడా సోనియా గాంధీ జన్మదినం ను పురస్కరించుకొని ప్రారంభించడం కాంగ్రెస్ నాయ కులతో పాటు కార్యకర్తలతో పాటు జనం హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ జన్మ దిన వేడుకలు రాష్ట్ర అటవీ, దేవాదా య శాఖ మంత్రి అయినా కొండా దంప తులు ఆదే శాల మేరకు చేయడం జరిగిం దని అన్నారు.ఈ కార్యక్రమంలో సాజిద్, తత్తరి లక్ష్మణ్, జన్ను ఆదం, కిషన్, నూతన్, మహ మూద్, నాసిర్, సత్తార్, జావీద్, కిన్నెర రవి తదితరులు పాల్గొన్నారు.

దేశాయిపేటలో మిఠాయిల పంపిణీ

వరంగల్ దేశాయిపేట బాబు జగ్జీవన్ రావు కూడలిలో సోనియా గాంధీ జన్మదినం పురస్క రించుకొని కాంగ్రెస్ నాయకులు జన్ను అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు సోనియా గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి, మిఠాయిల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జన్ను పూర్ణ ప్రసన్న, పోగుల రాము, సధువాల కెనేడీ, కె.అనిల్, జి.అనిల్, సునీల్, రాజు శ్రీను, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

మట్టెవాడ : కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ పుట్టిన రోజు వేడుకలను వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించుకున్నారు 11వ డివిజన్ అధ్యక్షులు గన్నారపు సంగీత్ కుమార్ ఆధ్వర్యంలో రంగంపేట వద్ద సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి వద్దులకు పండ్ల పంపిణీ నిర్వహించారు.

గీసుకొండ : మండలంలోని కొనేమాకుల క్రాస్ వద్ద సోనియా గాంధీ జన్మదిన వేడుకలు రుద్రప్రసాద్ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి ఘనంగా నిర్వహిం చారు. మండల పార్టీ అధ్యక్షుడు ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ మాకు తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి తెలంగాణ ప్రజలు జీవితాంతం రుణపడి ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చాడ కొమురారెడ్డి, దూల వెంకన్న, ఎంపీపీ బీమాగాని సౌజన్య, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరపు స్వామి, కుసం రమేష్, ఎండి జావిద్, ఎంపీటీసీలు మనిగోపాల్, భరత్ కోమల, కో-ఆప్షన్ నెంబర్ ఎండి.రహీం, వజ్రా రాజు, సరిత, వెంకటేశ్, అల్లం మర్రెడ్డి,కొమ్ము శ్రీకాంత్, మాదాసి రాంబాబు, ప్రభాకర్, ప్రవీణ్, రమేష్, రవికుమార్, నాగరాజు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద శనివారం కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ 77వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోఎంపీటీసీ బొట్ల మహేంద్ర, సొసైటీ డైరెక్టర్ జూలపెల్లి గంగాధర్‌రావు, ఏఎంసి మాజీ డైరెక్టర్ పిన్నింటి సునీల్‌రావు, జూలపెల్లి సురేందర్ రావు, కంటెం సుధాకర్,యువ నాయకులు జూలపెల్లి మనోజ్‌రావు, పోకలశంకర్,వంగసాయికృష్ణ, కూసం ప్రవీణ్,గొలుసుల రాజు, కనకరాజు తదితరులు పాల్గొన్నారు. మండల లోని ఏ నుగల్ లో సోనియా గాంధీ జన్మ దిన వేడుకలునాయకురాలు తొర్రి పద్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు.

నల్లబెల్లి : సోనియాగాంధీ జన్మదిన వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణంలో కేక్‌కట్ చేసి ప్రయాణికులకు పండ్లను పంపిణీ చేశారు. మండలంలోని మేడపల్లిరాంపూర్ జంటగ్రామాలు, లింకలపల్లిలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాలోతు రమేష్, చర్ల శివారెడ్డి, మాలోతు చరణ్ సింగ్, బేతి భరత్, బత్తిని మహేష్, కృష్ణ, నల్గొండ సుధాకర్, బాబు, ఇంద్రారెడ్డి, రాంలాల్, అఖిల్, రాజు, రమేష్ పాల్గొన్నారు.

నర్సంపేట : కాంగ్రెస్ నేత సోనియాగాంధీ 78వ పుట్టినరోజు వేడుకలు కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ ను కట్ చేసి సోనియా గాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్ రావు, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ దేశ అభ్యున్నతి కోసం పాటుపడే మహనీయులలో నిస్వార్థ సాధకురాలు సోనియా గాంధీ అన్నారు. తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్ష తెలంగాణ రాష్ట్ర ప్రకటన సోనియా గాంధీ జన్మదిన రోజే వెలువడిందని తెలిపారు. ఇచ్చిన మాటను ప్రకారం సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సోనియాగాంధీ ప్రకటించిన 6 గ్యారంటీ సంక్షేమ పథకాలలో రెండింటిని సోనియా గాంధీ పుట్టిన రోజున ప్రారంభించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాలాయి శ్రీనివాస్,మాజీ సర్పంచ్ చిలువేరు రజనీ భారతి, రమేష్, పాలాయి రవి, మాదాసి రవి, సర్పంచ్ పార్వతమ్మ, ప్రజా ప్రతినిధులు, మహిళ బాధ్యులు,విద్యార్థి యువజన బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

సంగెం : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మాధవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి తెలంగాణ ప్రజలు రిటర్న్ గిఫ్ట్ తో పట్టం కట్టారని అన్నారు. ఈ సందర్భంగా సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి,కేక్ కట్ చేశారు.పండ్లు స్వీట్లు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో నాయకులు జనగాం రమేష్,తీగల రాజేష్, నరసింహనాయక్, మెట్టుపల్లి రమేష్,అనిల్, ఎల్లయ్య, తాళ్లపల్లి శ్రీనివాస్,సంధ్యారాణి,రాధిక, కవిత, ఉమాదేవి, రాజు, శ్రీకర్, రమేష్, కాంగ్రెస్ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం : మండలకేంద్రంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శాఖమూరి హరిబాబు మాట్లాడుతూ.. సోనియా గాంధీ ఇచ్చిన మాట ప్రకారం ప్రత్యేక రాష్ట్రానికి అనుమతి ఇచ్చి మూడోదఫా అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి ఇందిరమ్మ పాలన తెలంగాణ రాష్ట్రంలో నడుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షుడు యడ్ల జగన్మోహన్ రెడ్డి, తదితర మండల నాయకులు పాల్గొన్నారు.

రాయపర్తి : కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలను శనివారం మండలకేంద్రంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చ రమేష్ కేక్ కట్ చేశారు. తదుపరి మిఠాయి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాచర్ల ప్రభాకర్, ఈరెడ్డి నరసింహారెడ్డి, ఏసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ముద్రబోయిన వెంకటేశ్వర్లు, సరికొండ కష్టారెడ్డి, రెంటాల గోవర్ధన్‌రెడ్డి, మచ్చ నీలయ్య, కోతి వీరన్న, కష్ణమాచార్యులు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ : మండల కేంద్రంలో ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ జన్మదిన వేడుకలను పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ కూడలిలో జరిగిన వేడుకల్లో పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం సోనియాగాంధీ చిత్రపటానికి పీసీసీ సభ్యులు రంజిత్‌రెడ్డి, మండల, పట్టణ అధ్యక్షులు బక్కి అశోక్, హరిప్రసాద్, రావుల హరీష్‌రెడ్డి, నాయకులు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలోఅశోక్, హరిప్రసాద్, హరీష్‌రెడ్డి, చల్లా శ్రీపాల్‌రెడ్డి, సుబ్బారెడ్డి, సుధాకర్‌రెడ్డి, చెన్నకేశవులు, సాయిక్రిష్ణ, తిరుమల్, శివకుమార్, రాచకొండ రఘు, సింగం ప్రశాంత్, రామారపు శిరీషరాము, పొలిశెట్టి భానుప్రకాష్, ఈదునూరి దిలీప్, ఎడ్ల వెంకన్న, రావుల మహిపాల్‌రెడ్డి, పాపిరెడ్డి, సుధాకర్, ప్రభాకర్, వెంకన్న, నరేష్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

సోనియా గాంధీ రుణం తీర్చుకోలేనిది

హసన్‌పర్తి : నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చి ఎందరో తల్లుల గర్భశోకాన్ని గుర్తించి తెలంగాణ ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ రుణం తీర్చుకోలేనిదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోరెడ్డి మహెందర్‌రెడ్డి అన్నారు. గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం హసన్‌పర్తి బస్టాండులో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్ అధ్యక్షతన సోనియా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పోరెడ్డి మహెందర్‌రెడ్డి, సర్పంచ్ జోరుక పూల కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగెళ్లపల్లి తిరుపతి, వింజమూరి వెంకటేశ్వర్లు, పోతరాజు ప్రభాకర్, పుల్లరవి, ఆరెల్లి వెంకటస్వామి, నన్నెంశెట్టి స్వామి, బల్సుకూరి శ్రీనివాస్, రాంరాజు, ముస్కు సదానందం, దూడల ప్రకాష్, గొర్రె కిరణ్, గొర్రె రమేష్, నన్నెంశెట్టి రుషిలు పాల్గొన్నారు.

వర్ధన్నపేట : సోనియాగాంధీ జన్మదిన వేడుకలను పురస్కరిం చుకొని మండలంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించి చిత్రపటానికి పూలమాలలు వేసి పాలాభిషేకం చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులతో కలిసి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ అఫ్సర్, మున్సిపల్ కౌన్సిలర్ సమ్మెట సుదీర్, పట్టణ కార్యదర్శి కొండేటి బాలక్రిష్ణ, సిలువేరు శ్రీధర్, మైస సురేష్, బెజ్జం పాపారావు, దుబ్బాక శివ, మైస శ్రీను, తదితరులు పాల్గొన్నారు.